

రైతులు ఆనందంతో ఉన్నారు..

- తెలంగాణ రాష్ట్ర ప్రజల కల సాకారం..
- 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా
- పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకోవడంతో ఎంతో లాభం
- నిరంతర విద్యుత్‌ను వద్దనే వారు ఎవరూ లేరు
- ఆటో స్టార్టర్లు రైతులు స్వచ్ఛందంగా తీసేసుకోవాలి
- దేశంలో తలసరి విద్యుత్ వినియోగంలో మనమే ముందంజ
- ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్ రావు


11

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 మహబూబాబాద్

బుధవారం 3, జనవరి 2018



కలెక్టర్ ప్రీతిమీనా బదిలీ

- జిల్లా తొలి కలెక్టర్‌గా కీలక బాధ్యతలు
- పాలనలో కనిపించిన ముద్ర
- విద్య, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి
- బదిలీకి ఎమ్మెల్యేతో వివాదమే కారణమా...?
- ఇన్‌చార్జిగా ఖమ్మం కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు బాధ్యతలు

13



వెనుకబాటులో.. జిల్లా నెం.1



- అక్షరాస్యతలో అధ్వానం..
- పక్కాగృహాలు తక్కువే..
- వైద్యసేవలు అంతంతమాత్రమే
- కనిపించని వ్యవసాయేతర రంగాల అభివృద్ధి
- జిల్లా వెనుకబాటు, పేదరికంపై నీతిఆయోగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక
- ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని వామపక్షాల డిమాండ్

అత్యధిక గిరిజన జనాభా కలిగిన, వ్యవసాయాధారిత జిల్లాగా గుర్తింపు పొందిన మానుకోట అభివృద్ధిలో.. అట్టడుగులో ఉందని స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే తేల్చింది. పేదరికం..వెనుకబాటుతనానికి గల కారణాలను పేర్కొంటూ ఆయా జిల్లాలపై నివేదికను నీతి అయోగ్‌కు పంపించింది. ఈ నివేదిక జిల్లాలో వ్యవస్థీకృతమైన సమస్యలను.. గ్రామీణ పేదిరికాన్ని అంకెల్లో తెలియజేస్తోంది. ఆయా రంగాల్లో అభివద్ధి సాధించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధుల కేటాయింపు చేయాలని,ప్యాకేజీలు ప్రకటించాలని వామపక్షాల నాయకులు కోరుతుండటం గమనార్హం.

-ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్



మానుకోటలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డి



మట్టెవాడ జీపీ పరిధిలోని నేలవంచ తండాకు వెళ్లే మట్టి రోడ్డు

గిట్టుబాటు ధరల్లేక
అల్లాడుతున్న రైతులు

3

- ఆ 'నలుగురు' మార్కెట్లను సందర్శించాలి
- ప్రచార ఆర్భాటానికే వెయ్యి కోట్లు
- ఉత్తరాలు రాసే పనిలో మంత్రి హరీష్‌రావు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి



కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో రైతులతో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఉపాధిలో మార్పులు

- పనిచేయని కూలీల జాబ్‌కార్డులు రద్దు
- ఒక్కో సంఘంలో 20నుంచి 40కి పెరగనున్న కూలీలు
- సగానికిపైగా మేట్లుగా మహిళలు
- జిల్లాలో 4.85లక్షల కూలీలు
- 16,209 శ్రమశక్తి సంఘాలు

20



15మంది ఈజీఎస్
సిబ్బందిపై వేటు

- విధుల్లో అలసత్వం వహించడమే కారణం
- డీఆర్డీవో పీడీ వైవీ గణేష్

9

8




సీపీబాట దళనాయకుడు..
రషీద్ లొంగుబాటు

- వివరాలు వెల్లడించిన ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి
- ప్రస్తుతం ప్రజలు ఆదరించడంలేదు : రషీద్

ట్రాక్టర్ కిందపడి చిన్నారి మృతి - 8

TRENDZ



- అరచేతిలో పుస్తక ప్రపంచం
- ఆన్‌లైన్‌లో నింపాదిగా పుస్తకాలు చదివేస్తున్న యూత్
- ఒక్కక్లిక్ దూరంలో వేలాది పుస్తకాలు
- సాంకేతిక విప్లవం సాధించిపెట్టిన సౌకర్యం

చదివేద్దాం ఈ-బుక్

'పుస్తకం హస్తభూషణం' అనేది నాటి మాట.. 'సెర్చ్ స్మార్ట్.. రీడ్ స్మార్ట్' అనేది ఈతరం మాట.. గతంలో ఒక మంచి పుస్తకం చదవాలనుకుంటే ఏ లైబ్రరీకో... పుస్తకాల షాపుకో వెళ్లాల్సి వచ్చేది. అక్కడి పుస్తకాల దొంతరలన్నీ ఎంతో శ్రమకోర్చి వెతికేతే గానీ మనకు కావాల్సిన పుస్తకం దొరికేది కాదు. ఈ-బుక్ విధానం అందుబాటులోకి వచ్చిన తర్వాత పుస్తక ప్రపంచం అరచేతిలో ఇమిడిపోయింది. మౌజ్‌ను క్లిక్ చేసి, స్క్రీన్‌ను టచ్ చేసి, ఆండ్రాయిడ్ ఫోన్‌లో యాప్‌ను ప్రెస్ చేస్తేచాలు.. పుస్తకాలు కళ్లెదుట ప్రత్యక్షమయ్యే కాలం వచ్చేసింది. జేబులోంచి డబ్బులు చెల్లించకుండానే వేలాది పుస్తకాలను డౌన్‌లోడ్ చేసుకొని నింపాదిగా చదువుకునే సౌలభ్యం కల్పిస్తుంది 'ఈ-బుక్'..

❑ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఈ-బుక్ సౌకర్యం అందుబాటులో వచ్చిన తర్వాత పుస్తక ప్రపంచమే మారిపోయింది. సంప్రదాయక పఠనం స్థానాన్ని టచ్‌స్క్రీన్ రీడింగ్ చోటు దక్కించుకుంది. ఇంట్లోని సెల్ఫ్‌లలో కొలువుదీరాల్సిన పుస్తకాలు వివిధ ఈ-బుక్ వెబ్‌సైట్లలో డిజిటల్ రూపంలో సాక్షాత్కరిస్తున్నాయి. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ అంటూ సోషల్ మీడియాలో గిరికీలు కొడుతున్న ఈ తరం తీరికదొరికినప్పుడల్లా ఈ-బుక్‌లలోకి తొంగిచూస్తోంది.

ఈ-బుక్ అంటే..

ఈ బుక్ అంటే... డిజిటల్ ఫామ్‌లో లభించే ఒక ఎలక్ట్రానిక్ పుస్తకం. టెక్ట్స్, ఇమేజెస్ లేదా రెండూ కంప్యూటర్ ఫ్లాట్ ప్యానెల్‌పై లేదా ల్యాప్‌ట్యాప్ ,ఆండ్రాయిట్ టచ్ స్క్రీన్‌పై చదవగలిగేది. ముద్రిత పుస్తకానికి ఎలక్ట్రానిక్ వెర్షన్ అన్నమాట. ఈ-బుక్‌లో పుస్తకాలనే కాకుండా వివిధ అంశాల డాక్యుమెంట్లు, స్క్రిప్టులనూ చదవొచ్చు.

వెబ్‌సైట్లే.. పుస్తకాల అరలు..

ఈ-బుక్ రీడింగ్ కోసం పలు వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలోకి వెళితే పుస్తక ప్రపంచం సాక్షాత్కారం అవుతుంది. ఉదాహరణకు ఈ-బుక్ వెబ్‌సైట్‌నే తీసుకుంటే .. ఇందులో 684 కేటగిరీలో 10363 పుస్తకాలను ఉచితంగా పొందొచ్చు. ప్రాచీన కాలం మొదలుకొని, ఆధునిక కాలం వరకు ఆయా రచయితలు రాసిన ఎన్నో ప్రసిద్ధ పుస్తకాలను చదవొచ్చు. డబ్లుడబ్ల్యుడబ్ల్యు.కోబో. కమ్/ సీఏ/ఈఎన్/పి/ఫీ ఈ-బుక్స్‌లోకి వెళితే అన్నీ కొత్త పుస్తకాలే దొరుకుతాయి.

వినొచ్చు కూడా..

పుస్తకం అంటే చదవగలిగేదని మనకు తెలుసు. ఈ-బుక్ ద్వారా ఆ పుస్తకంలోని ప్రతి అక్షరాన్ని పొల్లుపోకుండా వినొచ్చు కూడా. ఎలక్ట్రానిక్ డివైజ్‌లోని బుక్ రీడింగ్ టూల్‌లో సెట్టింగ్ చేసుకొని, హెడ్‌ఫోన్స్ ఆన్ చేసి చెవులకు తగిలిస్తే పుస్తక పఠనం షురూ అయిపోతుంది.

వరల్డ్ నెంబర్ 1.. బుక్‌బూన్ డాట్‌కామ్..

bookboon.com

బుక్‌బూన్ డాట్‌కామ్ ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-బుక్ పబ్లిషర్. ఇందులో వెయ్యి పుస్తకాలు ఉన్నాయి. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ఈ సైట్ నుంచి టెక్ట్స్‌బుక్స్, బిజినెస్ బుక్స్‌ను పీడీఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

- 'ఓపెన్ ఈ బుక్స్' కూడా అతిపెద్ద ఈ-బుక్ సైట్.
- ఈ-బుక్ రీడర్ గూగుల్ ప్లేలోని ఆండ్రాయిడ్ యాప్. ఇది కూడా ఉచితమే.
- ఫ్రీకిడ్స్‌బుక్స్ డాట్ ఓఆర్‌జీ సైట్‌లోకి వెళ్తే చిన్నపిల్లల పుస్తకాలు చదవొచ్చు.
- అమెజాన్ క్యాండిల్ ఆన్‌లైన్‌లో ఈ- పుస్తకాలను విక్రయిస్తున్న సంస్థ.

amazonkindle

OPEN eBOOKS

సెల్ఫీ స్టార్

కాకతీయ జూపార్క్ వద్ద..



హాయ్.. నేను నా ఫ్రెండ్స్‌తో కలిసి ఇటీవల వరంగల్ హంటర్‌రోడ్డులోని కాకతీయ జూపార్క్‌ను సందర్శించాం. అక్కడి వాతావరణం మాకెంతో నచ్చింది. పక్షులు, జంతువులు, చిరుతపులులు, ఎలుగుబంట్లను తిలకిస్తూ రోజంతా గడిపాం. పచ్చటి చెట్ల మధ్యన మాకు టైమ్ అనేదే తెలియలేదు. నా ఫ్రెండ్స్ శ్రీకాంత్, ప్రవీణ్‌రెడ్డి, అరవింద్‌రావు, నితిన్‌తో కలిసి దిగిన సెల్ఫీ ఇది. మీరూ ఓ సారి జూపార్క్‌కు వెళ్లిరండి.

-చింటురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మామిండ్ల వీరయ్యపల్లి, నల్లబెల్లి(మం.), వరంగల్ రూరల్ జిల్లా సెల్: 77992 25110

మీరూ పంపండి

లోకల్ నుంచి గ్లోబల్ వరకు ప్రసిద్ధ ప్రదేశాల్లో మీరు మీ ఫ్రెండ్స్‌తో సెల్ఫీలు దిగారా? వాటిని పూర్తి వివరాలతో కింద పేర్కొన్న మెయిల్ ద్వారా మాకు పంపండి. 'సెల్ఫీ రాజా' శీర్షికన ప్రచురిస్తాం. సెల్ నెంబర్ తప్పనిసరి.

wgldesk1974@gmail.com

యూత్ వాయిస్



ఈ ఏడాదైనా టీఆర్‌టీ నిర్వహిస్తారా?

పాత సంవత్సరం పోయింది. కొత్త సంవత్సరం వచ్చింది. గత సంవత్సరంలోనే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి టీఆర్‌సిని ప్రభుత్వం నిర్వహిస్తుందని నిరుద్యోగ యువతీ యువకులు ఎంతో ఆశపడ్డారు. కానీ వారి ఆశలు చివరికి నిరాశే అయింది. టీఆర్‌సి నిర్వహించడంపై రాష్ట్ర ప్రభుత్వం దొంగాట ఆడుతోంది. ఎట్లా జరపాలనే విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదు.

- బొట్ల మనోహర్, కేయూ విద్యార్థి

ఉద్యోగ ఖాళీల భర్తీ ఎప్పుడు?



తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అందరికి ఉద్యోగాలని ఇచ్చిన హామీ నెరవేరలేదు. లక్షా 50 వేల ఉద్యోగాల భర్తి కలగానే మిగిలింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ ఉద్యోగాల భర్తీకి ఇప్పటి వరకు ఇచ్చిన నోటిఫికేషన్లను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. వాటిలో కొన్ని వివాదంలో చిక్కుకొని అటకెక్కాయి. కనీసం కొత్త సంవత్సరంలోనైనా నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతాయని ఆశించవచ్చా?

- కన్నం సునిల్, కేయూ విద్యార్థి



యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలి

యువశక్తిని సద్వినియోగం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. యువశక్తి నిర్మాణానికి క్రియాశీల కార్యక్రమాలేవి ప్రస్తుతం అమలు కావడం లేదు. యువజన సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు కూడా పెద్దగా ఏమీ లేవు. నిరుద్యోగులైన యువకులకు దశ దిశ లేకుండా పోయింది. వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

- నాంపెల్లి శ్రీకాంత్, వరంగల్

గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులు

- ఆ 'నలుగురు' మార్కెట్లను సందర్శించాలి
- ప్రచార ఆర్భాటానికే వెయ్యి కోట్లు
- ఉత్తరాలు రాసే పనిలో మంత్రి హరీష్‌రావు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి

కేసముద్రం, జనవరి 2 : గిట్టుబాటు ధర లేక వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితుల్లో రైతులు అల్లాడుతుంటే దున్నపోతుపై వానపడ్డట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు మార్కెట్లను సందర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. పథకాల ప్రచారానికే రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతులకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. మార్కెట్‌కు ధాన్యం, వేరుశనగ తీసుకువచ్చిన రైతులను కలిసి వారికయ్యే పెట్టుబడి, వచ్చిన ధరలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది తెగుళ్ల కారణంగా దిగుబడులు సగానికి సగం పడిపోయాయని, తెగుళ్ల నివారణకు పెట్టుబడి వ్యయం రెట్టింపయిందని తెలిపారు. అయితే మార్కెట్లో ధరలు మాత్రం గత ఏడాది కంటే తక్కువగా ఉండడంతో రైతులకు కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లలో కేవలం 10శాతం సరుకును అధిక ధరలతో ఖరీదు చేసి మిగతా సరుకునంతా కనిష్ఠ ధరలతో కొంటున్నారని, గరిష్ఠ ధరలను చూపి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులు నలుగురు ఎలాంటి పోలీసు, గన్‌మెన్ల రక్షణ లేకుండా మార్కెట్లను సందర్శించి రైతులతో మాట్లాడితే వారి ఆవేదన అర్థమవుతుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో రైతులను ఆదుకునేందుకు మిర్చి, పసుపు పంటలకు ప్రభుత్వ మద్దతు ధరకు బోనస్ ప్రకటించామన్నారు. ఈ ప్రభుత్వం ఎందుకు బోనస్ ప్రకటించడంలేదని ప్రశ్నించారు. పత్తికి బోనస్ అడిగితే ఆ బోనస్ కోసం కేంద్రానికి లేఖలు రాసే పనిలో మార్కెటింగ్ శాఖ మంత్రి హరీష్‌రావు ఉన్నారని ఎద్దేవా చేశారు.

రైతుల కోసం ప్రత్యేక నిధి ఏమైంది...?

రైతుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని టీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏమైందని రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రశ్నించారు. గత నాలుగు ఖరీఫ్, రబీల్లో రైతులు ధరలు లేక ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. 24 గంటల కరెంటు జిమ్మిక్కులను రైతులు గమనిస్తున్నారని, 9 గంటల పగలు విద్యుత్ ఇస్తే చాలని రైతులు కోరుతున్నారని తెలిపారు. పథకాల అమలులో విఫలమవుతూ ప్రకటనలకు మాత్రం వెయ్యి కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం గిట్టుబాటు ధరల సమస్యను విస్మరించి 2018 ఖరీఫ్‌లో ఎకరాకు రూ.4వేలిస్తామని ప్రకటిస్తున్నారన్నారు. రైతులను ఆదుకునేందుకు పత్తికి ఎకరాకు రూ.25వేలు, ధాన్యం, వేరుశనగాయకు రూ.15వేల చొప్పున బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, పార్టీ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు గన్నోజు శ్రీనివాసాచారి, మండల కన్వీనర్ మాచర్ల ప్రసాద్, జాటోత్ సంతోష్, భూపతి మల్లయ్య, భూక్య సునీత, కొండపల్లి రాంచందర్‌రావు, చాగంటి భీముడు, ఆంగోత్ కిషన్, మార్గం సారంగం, ఎస్‌కె.జాని, సుందర్ వెంకన్న, గండు విజయ్‌కుమార్, సంద శ్రీను, బెజ్జం వెంకన్న, ఏశబోయిన ఎల్లయ్య, గంజ పొడుగు శ్రీను, మేకల వెంకన్న, కముటం స్వామి తదితరులు పాల్గొన్నారు.


కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో విలేకరులతో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న కారు

గాయపడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

మహబూబాబాద్ క్రైం, జనవరి 2: మహబూబాబాద్ పట్టణం గుమ్ముడూరు లోని పెట్రోల్‌బంక్ సమీపంలో మంగళవారం ఓ ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, బాధితుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... గుమ్ముడూరుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బూర వెంకన్న తన ద్విచక్రవాహనంలో పెట్రోల్ పోయించుకోవడానికి గుమ్ముడూరు పెట్రోల్ బంక్‌కు వెళ్తున్నాడు. ఇదే సమయంలో పాల్వంచకు చెందిన ఓ కారు మహబూబాబాద్‌లోని ఇల్లందు బైపాస్ నుంచి నర్సంపేట బైపాస్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు దాటి పెట్రోల్ బంక్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తున్న వెంకన్నను వేగంగా వస్తున్న కారు బలంగా ఢీకొంది. దీంతో వెంకన్న కాలుకు తీవ్రగాయాలు కాగా అతడిని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వెంకన్న ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు బంధువులు వెల్లడించారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక


లేఖన, శశివర్ధన్

కేసముద్రం, జనవరి 2 : ఢిల్లీలో ఈ నెల 3 నుంచి 6 వరకు జరుగనున్న 30వ సబ్‌జూనియర్ అసోసియేషన్ నెట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు కల్వల మోడల్ స్కూల్ విద్యార్థిని చెడుపల్లి లేఖన, స్టేషన్ కేసముద్రం హైస్కూల్ విద్యార్థి ఎస్.శశివర్ధన్ ఎంపికైనట్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.సాంబరెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.సూర్యారావు తెలిపారు. కోచ్ తుమ్మ సురేష్‌కుమార్ శిక్షణలో మహబూబ్‌నగర్‌లో డిసెంబరు 3న జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు వారు వెల్లడించారు.

వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

కొత్తగూడ, జనవరి 2: అమ్మాయిపై వేధింపులకు పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై బాబూరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సాధిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలూరి కుమారస్వామి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం మండలంలోని గోపాలపురం గ్రామానికి వచ్చిన ఆయన స్థానిక యువతి ఇంటికి వెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడడంతోపాటు అత్యాచార యత్నం చేయబోగా యువతి కేకలు వేసింది. దీంతో గ్రామస్థులు తరలివచ్చి కుమారస్వామి దురాగతాన్ని అడ్డుకున్నారు. స్థానికులంతా కలిసి ఆయనను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

టీజీసీటీఏ జిల్లా కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2 : తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్ల సంఘం(టీజీసీటీఏ) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మహబూబాబాద్, గార్ల, తొర్రూరు, మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రమావత్ రవి, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు, మహిళా కార్యదర్శిగా హడసరాణి, కోశాధికారిగా జి.వాల్యాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీని యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఓదేల్‌కుమార్, పూర్ణచందర్‌రావు, సభ్యులు అనిల్‌కుమార్, విష్ణుకుమార్ అభినందించారు.


రమావత్ రవి, రాంబాబు

అక్రమంగా రవాణా చేస్తున్న బెల్లం పట్టివేత

గూడూరు, జనవరి 2: గూడూరులో మంగళవారం ట్రాన్స్‌పోర్టు వాహనం ద్వారా వ్యాపారులకు చేరవేస్తున్న నల్లబెల్లం నిల్వలను ఎస్సై ఎస్కే యాసిన్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. వరంగల్ నుంచి డీసీఎం వ్యాన్‌లో బెల్లం సరఫరా అవుతున్నట్లు పోలీసులకు అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు దాడులు చేసి 15 కాటన్‌లలో సుమారు 3 క్వింటాళ్ల బెల్లం నిల్వలను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ వద్దనున్న రసీదుల ఆధారంగా వ్యాపారులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వివరాలు సేకరించారు. మేడారం జాతర దృశ్యా బెల్లం దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు పోలీసులకు తెలిపారు. బెల్లం అమ్మడం నేరమని, కేసు నమోదు చేస్తామని ఎస్సై యాసిన్ హెచ్చరించారు. జాతరను దృష్టిలో ఉంచుకొని బెల్లంపై ఆంక్షలను తొలగించాలని వ్యాపారులు కోరుతున్నారు.



పోలీసులు పట్టుకున్న బెల్లం నిల్వలు

గంజాయి మొక్కల దహనం

మహబూబాబాద్ రూరల్, జనవరి 2 : మహబూబాబాద్ మండలం లక్ష్మీపురం గ్రామ శివారు కొమ్ముగూడెం తండాలో వంద గంజాయి మొక్కలను రూరల్ ఎస్సై జితేందర్ ఆధ్వర్యంలో తొలగించి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమ్ముగూడెం తండాకు చెందిన బానోత్ భీమా, గుగులోతు భీక్కు, బానోత్ హలికి చెందిన మిరపతోటలో అంతర పంటగా గంజాయిని సాగు చేశారన్నారు. మంగళవారం పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకుని సుమారు వంద గంజాయి మొక్కలను తొలగించి దహనం చేశామన్నారు. వీటి విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని చెప్పారు. గంజాయి మొక్కలు సాగు చేసిన రైతులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


లక్ష్మీపురం గ్రామశివారు కొమ్ముగూడెం తండాలో గంజాయి మొక్కలను తొలగిస్తున్న రూరల్ ఎస్సై జితేందర్

‘భూపతిపేటలో మీ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి’

గూడూరు, జనవరి 2: గూడూరు మండలం భూపతిపేట గ్రామంలో మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీపీ చెల్పూరి వెంకన్న కోరారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్ రాజుకు విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు సర్టిఫికేట్‌ల కోసం మండలానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని వెంటనే మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. స్పందించిన తహసీల్దార్ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానన్నారు.

గిరిజన రైతులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 2: కలెక్టరేట్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న గిరిజన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుం దని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. నూతన కలెక్టర్ కాంప్లెక్స్ కార్యాలయ నిర్మాణానికి సాలార్ తం డా సమీపంలోని అసైన్డ్ భూమిని కేటాయించిన విషయం విధితమే. అయితే గిరిజన రైతులు తాము అనే క ఏళ్ల నుంచి వ్యవసాయం చేసుకుం టూ జీవనం సాగిస్తున్నామంటూ స్థా నికులు పలుమార్లు సర్వేలను అడ్డు కున్నారు. ఈ విషయాన్ని అధికారు లు ప్రభుత్వానికి నివేదించడంతో రైతులకు పరిహారం కింద రూ.3 కోట్లు మంజూరయ్యాయి. పట్టేదార్ పాస్ పుస్తకాలున్న రైతులకు ఎకరాకు రూ.18లక్షల చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అసైన్డ్ భూమి సాగు చేసుకుంటున్న కొంత మందిరైతులకు పాస్ పుస్తకాలు లేక పోవడంతో వారు నష్టపోవాల్సి వస్తోంది. దీంతో సాగులో ఉన్న రైతులందరికీ పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేయడంతో మంగళవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో భాస్కర్‌రావు సాలార్‌తండాలోని భూనిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎమ్డీ. ఫరీద్, చిట్యాల జనార్ధన్, మార్నేని రఘు, ధారావత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.


పరిహారం ఇప్పించాలని ఎమ్మెల్యే కాళ్లపై పడి ప్రాధేయపడుతున్న గిరిజన మహిళా రైతు

‘విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి’

నెల్లికుదురు, జనవరి 2: కళాశాల, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గం యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. నెల్లికుదురులో మంగళవారం ఆయన మాట్లాడుతూ మోడల్‌స్కూల్ హాస్టల్ ప్రారంభించాలన్నారు. ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు వంటగదులు నిర్మించి గ్యాస్‌పొయ్యిలు అందించాలన్నారు. పాఠశాలల్లో బయోమెట్రిక్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, రాజు, రవీందర్, మురళి, సతీష్, మోతీలాల్ పాల్గొన్నారు.


కేసముద్రంలో మాట్లాడుతున్న టీ-మాస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న

హామీలను విస్మరించిన ముఖ్యమంత్రి

టీ-మాస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న

కేసముద్రం, జనవరి 2 : ప్రజలకిచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయడం లేదని టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న ఆరోపించారు. కేసముద్రంలో గుజ్జునూరి బొందయ్య అధ్యక్షతన టీమాస్ ఫోరం మండల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రజల హక్కుల సాధనలో ఎన్ని చిక్కులు ఎదురైనప్పటికీ టీమాస్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోతోందన్నారు. ఈనెల 3 నుంచి 10 వరకు గ్రామకమిటీల నిర్మాణం, 16 నుంచి 19 వరకు అంబేద్కర్ సెంటర్‌లో రిలే నిరాహారదీక్షలు, 19న గ్రామాల సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లడం, 22న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చాగంటి కిషన్, జంగేటి కొమురయ్య, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, మోడెం వెంకటేశ్వర్లు, బాణాల నాగరాజు, చిన్నాల కట్టయ్య, మహ్మద్ రఫీ, భూక్య బిచ్చు, శీలం సత్యనారాయణ, పిల్లి సారంగపాణి, దండు నగేష్, శ్యామకూరి నర్సయ్య, సోమారపు మదార్, నర్సయ్య, మొగిళి, వెంకన్న పాల్గొన్నారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు, జనవరి 2: తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి, సామాజిక తెలంగాణ సాధనే టీమాస్ లక్ష్యమని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఆకుల రాజు తెలిపారు. నెల్లికుదురులో మంగళవారం టీమాస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో పెరమాండ్ల తిలక్‌బాబు, ఇసంపల్లి సైదులు, బాబుగౌడ్, బైస స్వామి, యాకూబ్‌పాష, సత్యనారాయణ, ఉప్పలయ్య, సలీమ్ రాయిపెల్లి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు

గూడూరు, జనవరి 2: గూడూరు మండలం మట్టెవాడ శివారు నేలవంచ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు సంబంధిత శాఖ అధికారులతో నివేదికలు తీసుకొని ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పంపిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.ఏ.రాజు తెలిపారు. నేలవంచ గ్రామ రోడ్డు దుస్థితిపై ఇటీవల ఆంధ్రజ్యోతి జిల్లా టాబ్లెయిడ్‌లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... గతంలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఫారెస్టు శాఖ అనుమతులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా మళ్లీ ప్రతిపాదనలు పంపించాలని సూచించినట్లు చెప్పారు. త్వరలో అటవీ శాఖ అనుమతులతో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి అనుమతులు లభించేలా చూస్తామని తహశీల్దార్ తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో నీటి వసతి, విద్యుత్ సమస్యలపై దృష్టి సారిస్తామని చెప్పారు.




రహదారి ప్రతిపాదనలు చూపిస్తున్న తహసీల్దార్ రాజు

రైతుల అభ్యున్నతికి
నిరంతర విద్యుత్

మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 2: రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని అందులో భాగంగానే జనవరి 1 నుంచి వ్యవసాయానికి తెలంగాణ సర్కార్ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అట్టడుగు వర్గాల అభ్యునతిపై దృష్టి సారించారన్నారు. రైతుల కష్టాలు తెలుసుకున్న సీఎం వారికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తేళ్ల శ్రీనివాస్, రవీంద్రాచారి, సైదులు, వెంకన్న, భూక్య ప్రవీణ్, లక్ష్మి పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా ఎస్పీని కలిసిన వెంకన్న

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 : జిల్లా పోలీస్ సూపరిండెంట్ నంద్యాల కోటిరెడ్డిని మంగళవారం గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ముత్యం వెంకన్న మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎస్పీ కోటిరెడ్డికి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎస్పీని కలిసిన వారిలో నూర్‌బాషా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహబూబ్‌పాషా, అడ్వకేట్స్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యుడు పల్లా రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ రావుల గిరిధర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎస్పీ కోటిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకన్న

బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శిగా ఉపేందర్‌గౌడ్

నెల్లికుదురు, జనవరి 2: బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన సుధగాని ఉపేదర్‌గౌడ్‌ను నియమిచినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నారపు యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్‌గౌడ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి పోరాడుతామన్నారు. తన నియామకానికి సహకరించినవారికి కృతజ్ఞతలు తెలిపారు.



వివిధ సంఘాల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 2 : తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ప్రీతిమీనా ఆవిష్కరించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈ సంఘం డైరీని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ బి.చత్రునాయక్, అధ్యక్షుడు ఎం.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి చట్ల యాకయ్య, కోశాధికారి ఎన్.రవీందర్‌రెడ్డి, ఏడీఏ రాజనరేందర్, ఏవోలు స్వామి, సతీష్, వ్యవసాయాధికారులు రామారావు, వాసుదేవరెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

కొత్తగూడలో...

కొత్తగూడ, జనవరి 2 : మండల కేంద్రంలో టీఎస్ పీఆర్టీయూ క్యాలెండర్‌ను మంగళవారం టీఎస్ పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఇరుప చంద్రయ్య ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ పూల యాదగిరి, ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అక్కపల్లి యాదగిరి, దనసరి అంజయ్య, ఊకె లక్ష్మయ్య, లక్ష్మీనర్సయ్య, వెంకన్న, పాపయ్య, పగడయ్య, విజయ్ పాల్గొన్నారు.

నెల్లికుదురు...

నెల్లికుదురు, జనవరి 2: తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్)క్యాలెండర్, డైరీలను మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు ఖలీద్ మహ్మద్, ఎం.శ్రీనివాస్, సైదుల్‌పాష, ఎస్.ఉప్పలయ్య, బాలు, సంపత్‌రెడ్డి, సురేందర్, ఉదయ్ కిరణ్, నాగరాజు, ఐలయ్య, ఉమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


కొత్తగూడలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీఎస్‌పీఆర్టీయూ నాయకులు


నెల్లికుదురులో టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ దృశ్యం

'సాగులో సూచనలు పాటిస్తేనే అధిక దిగుబడి'

దంతాలపల్లి, జనవరి2: పంట సాగులో రైతులు, వ్యవసాయాధికారుల, హార్టికల్చర్ అధికారుల సలహాలు పాటిస్తేనే అధిక దిగుబడి పొందుతారని ఏఈవో సందీప్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో మిర్చి పంటల నిర్వహణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు క్షేత్ర పరిశీలనలో అవగాహన కల్పించారు. సస్యరక్షణ కోసం రైతులు ఇష్టానుసారంగా మందులను పిచికారి చేయకూడదన్నారు. కార్యక్రమంలో ఏఈవో ముక్తేశ్వర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


పెద్దవంగర ప్రభుత్వ పాఠశాలలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

పెద్దవంగర, జనవరి2: మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. సీపీఎస్ రద్దు విధానానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, విజయ్‌కుమార్, రవీందర్ రెడ్డి, యాఖుబీ, నవీన్, కళాధర్, పూల రవి, శారద, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

బంద్ పాటించిన ప్రైవేట్ ఆస్పత్రులు

తొర్రూరు, జనవరి 2: ఐఎంఏ పిలుపు మేరకు మంగళవారం పట్టణ కేంద్రంలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఓపీ సేవలను పూర్తిగా నిలిపి వేశారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యుడు డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో డాక్టర్స్ ఎక్స్‌పర్ట్ కమిటీ ఉండేదని ప్రస్తుతం ఆ స్థానంలో రాజకీయ జోక్యంతో కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో వైద్యులంతా నిరసన తెలుపుతున్నట్లు వెల్లడించారు. గతంలో ఆయుర్వేదిక్, హోమియోపతి, అల్లోపతి సేవలు వేరువేరుగా ఉండేవన్నారు. ఒకే గొడుగు కిందికి తీసుకరావాలనే కారణంతో వైద్య వృత్తితో ప్రమేయం లేని వారితో కమిటీలు వేయడం మూలంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందరు డాక్టర్లు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు.



తొర్రూరులో ఆస్పత్రి షట్టర్‌పై అంటించిన పోస్టర్

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి ఎంఈవో రమేష్

దంతాలపల్లి, జనవరి2: మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో కె.రమేష్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సూరం ఉపేందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కోట ఉమేష్, ఉపాధ్యాయులు కుమారస్వామి, బాలాజీ, ఉపేందర్, పద్మావతి, బొమ్మ శ్రీనివాస్, రామలింగం, వెంకటరాం, వెంకన్న, హర్షవర్ధన్‌రెడ్డి, మురళి, శ్యాంసన్ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో...


నర్సింహులపేట ఎమ్మార్సీలో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నర్సింహులపేట, జనవరి 02: నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో కె రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని టీపీటీఎఫ్ 2018 నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీటీఎఫ్ క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఉపయోగంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సంపత్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్, మోహన్, పద్మావతి, బాలాజీ, సుధాకర్ పాల్గొన్నారు.

'పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి'

పెద్దవంగర, జనవరి 2: శీతాకాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండి గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలని ఎల్ఎస్ఏ (లైవ్‌స్టాఫ్ అసిస్టెంట్) మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో గాలి కుంటు నివారణకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది వీరన్న, సంతోష్, మహేందర్ పాల్గొన్నారు.

'సానుభూతి సభను విజయవంతం చేయాలి'

నర్సింహులపేట, జనవరి 2 : బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించే సాను భూతి సభను విజయవంతం చేయాలని సంస్థ మండల కోఆర్డినేటర్ సుకన్య అన్నారు. మంగళవారం మండలంలోని పడమటిగూడెంలో సర్పంచ్ హెచ్చు వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనాధ పిల్లలు, వృద్ధులను అక్కున చేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాతూరి రమేష్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

'ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి'

దంతాలపల్లి, జనవరి2: తొర్రూరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని తొర్రూరు ఏడీఈ జి. భాస్కర్‌రావు సూచించారు. విద్యుత్‌ను చౌర్యం చేసి వ్యవసాయ రంగానికి వాడుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. డివిజన్‌లోని దంతాలపల్లి 33/11 కేవీ పరిధిలో 3420 వ్యవసాయ కనెక్షన్లు, 65 వందల ఇతర విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. నూతనంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునేందుకు రూ.4920, ఇళ్లలో మీటర్లకు రూ.720 ఎస్సీ, ఎస్టీలు, మిగత వారు రూ.1550, కెటగిరి2 కింద రూ.22వందలు మీసేవలో డీడీలు తీసుకోవాలన్నారు.

'వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి'

నర్సింహులపేట, జనవరి 2 : ఉమ్మడి నర్సింహులపేట మండలంలోని అన్ని గ్రామాల్లో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఎంపీడీవో ఏ.గన్యరాజు అన్నారు. మంగళవారం పెద్దనాగారం, ముంగిమడుగు, కొమ్ములవంచ గ్రామాల్లో సందర్శించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహులపేట, బొజ్జన్నపేట, కొమ్ములవంచ, పెద్దనాగారం, దంతాలపల్లి, వేములపల్లి గ్రామాల్లో నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఎంపీటీసీలతో సమన్వయంతో నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము ఉపేంద్ర పుల్లయ్య, టీఏ సుధాకర్ ఉన్నారు.

పలు సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ


కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

తొర్రూరు, జనవరి 2: పట్టణ కేంద్రంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రావుల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికి ఉపయోగపడే రీతిలో క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందన్నారు. సంఘం ఆవిర్భావం నుంచి వృత్తిలో మరణించిన గీతకార్మికులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు శ్యామకూరి ఐలయ్య, కోశాధికారి బందారపు శ్రీనివాస్, గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, నాయకులు బండపల్లి వెంకన్న, నిమ్మల వెంకన్న, మోడెం వెంకన్న, పెరుమాండ్ల రమేష్, తాళ్లపల్లి రమేష్, మొగుళ్ల అశోక్, ఎం. రవీంద్రనాథ్, సీహెచ్. రమేష్, ముత్తిలింగం, ఉమ్మగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో...


పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జనుగ పురుషోత్తంరెడ్డి, జె.నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌టీయూ ఆవిర్భావం నుంచి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం వేణుమాధవరెడ్డి, సంఘం నాయకులు శ్రీధర్‌రెడ్డి, విప్లవరెడ్డి, శోభారాణి, ఐలయ్య, శ్రీను, శ్రీధర్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

'బంగారు తెలంగాణ సాధనలో భాగస్వాములమవుదాం'

చిన్నగూడూరు,జనవరి 2 : బంగారు తెలంగాణ సాధనలో ప్రతీ విద్యార్థి భాగస్వామిగా ఉండాలని టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దుండి మురళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పల్లెలకు జీవం పోస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోన్నారని వెల్లడించారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. డోర్నకల్ సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న సంక్షేమ పథకాలకు విస్తృతమైన ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు. మరిపెడలో 5న టీఆర్ఎస్వీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నాయకులు బాణోతు సురేష్, బాలక్రిష్ణ, పెరుమండ్ల శ్రావణ్‌లు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు కిట్ల పంపిణీ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2: నూతన సంవత్సర కానుకగా జనవరి 1 నుంచి కస్తూర్బా విద్యార్థినులకు రూ.250 విలువ గల కిట్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 కేజీబీవీల్లో సుమారు 4500 మంది విద్యార్థినులకు ప్రతీ మూడు నెలలకొకసారి విద్యాశాఖ ద్వారా ఈ కిట్లను అందజేయనున్నట్లు చెప్పారు. కిట్‌లో సబ్బులు, శాంపు, కొబ్బరి నూనె, ఫేషియల్ పౌడర్, టూత్‌పేస్ట్, బ్రష్, టంగ్‌క్లీనర్, దువ్వెన, న్యాప్‌కిన్, ఆల్‌ఔట్, హ్యాండ్ వాష్ ఉన్నట్లు వివరించారు.

ఏబీవీపీ వనవాసి సెల్ జిల్లా కన్వీనర్‌గా నరేష్



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2 : అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా వనవాసి సెల్ కన్వీనర్‌గా బోడ నరేష్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర కార్యసమితి సభ్యుడు నరేండ్ల ప్రవీణ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరం నుంచి సంఘ అభివృద్ధికి చేసిన కురవి మండలం కంచెర్లగూడెంకు చెందిన నరేష్‌ను జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సేవాలాల్‌సేన జిల్లా సంయుక్త కార్యదర్శిగా రమేష్‌నాయక్



మహబూబాబాద్ టౌన్, జనవరి2: సేవాలాల్‌సేన జిల్లా సంయుక్త కార్యదర్శిగా కురవి మండలం కంచెర్లగూడెం తండాకు చెందిన బానోతు రమేష్‌నాయక్ నియామితులయ్యారు. ఈ మేరకు సేన జిల్లా అధ్యక్షుడు దారవత్ వెంకన్ననాయక్ మంగళవారం ప్రకటించారు. రమేష్‌నాయక్ కొంత కాలంగా లంబాడీల సమస్యలపై ఉద్యమిస్తున్నారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి రమేష్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన బీరవెల్లి

గూడూరు, జనవరి 2: భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును మంగళవారం టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో కలుసుకొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గూడూరులోని పాకాల వాగుపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు.

సొంత ఖర్చులతో ముళ్లపొదల తొలగింపు

కేసముద్రం, జనవరి 2 : కేసముద్రం మండలం బేరువాడకు చెందిన చిట్టిమల్ల మురళి తన సొంత నిధులు రూ.10వేలు వెచ్చించి రోడ్డు వెంటనున్న ముళ్ల పొదలు తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా తెల్లబండతండా నుంచి బేరువాడ వరకు సుమారు కిలోమీటరు పొడవునా ఇరువైపులా ముళ్లపొదలు దట్టంగా పెరిగి వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఆర్యవైశ్య సంఘం ఎన్నికలకు నామినేషన్లు

కేసముద్రం, జనవరి 2 : కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం నియామకం కోసం మంగళవారం నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. స్టేషన్ కేసముద్రానికి చెందిన నలుగురు అభ్యర్థులు అధ్యక్ష పదవి కోసం పోటి పడడంతో ఎన్నికలు అనివార్యమైన విషయం విధితమే. ఈ మేరకు నలుగురిలో ఒకరు విరమించుకోగా బచ్చు పరమేశ్వర్, మంచెన శ్రీనివాస్, తొనుపునూరి వెంకటేశ్వర్లు నామినేషన్లు వేశారు. ఈనెల 7న ఎన్నికలు నిర్వహించనున్నారు.

లంబాడీలను జాబితా నుంచి తొలగించేంత వరకు పోరాటాలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 2: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేంత వరకు ఆదివాసీలు ఒక్కతాటిపై ఉంటూ రాజీలేని పోరాటాలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఆదివాసీ సమన్వయ కమిటి జేఏసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు కోరారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని జాక్ తీర్మాణించిన్నట్లు చెప్పారు.

జాక్ చైర్మన్‌గా ముఖర్జీ

ఆదివాసీ సమన్వయ కమిటి (జేఏసీ) జిల్లా చైర్మన్‌గా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కొటెం ముఖర్జీని ఎన్నుకున్నారు. కన్వీనర్లుగా మల్లెల కృష్ణ, ఇర్ప రామకృష్ణ, వీసం వెంకటేశ్వర్లు, పులి శ్రీను, దబ్బ శ్రీను, వట్టం బుచ్చురాములు, చుంచు ముత్యాలు, పాయం కృష్ణ, సుగుణ, రామారావులు ఎన్నికయ్యారు. సలహాదారుగా జక్క లక్ష్మయ్య, పెద్దల నాగేశ్వర్‌రావు, మేడ ఐలయ్య, వెంకటనర్సయ్య, లక్ష్మినారాయణ తదితరులు ఎన్నికయ్యారు.

దళిత,బహుజనులపై దాడి సిగ్గుమాలిన చర్య

మహబూబాబాద్ టౌన్, జనవరి 2: పుణె సమీపంలోని భీంకోరేగావ్ విజయస్థూపాన్ని సందర్శించడానికి వెళ్లిన దళిత, బహుజన సంఘాలపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ మాలమహానాడు(టీఎంఎం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి సుధాకర్ అన్నారు. దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులు, అభద్రత భావంతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు బెజ్జం ఐలయ్య, దాసరి ప్రకాశ్, దబ్బెటి శ్రీనివాస్, వెంకన్న, రత్తయ్య, మాలోతు వెంకన్న, రవి, మనోజ్ పాల్గొన్నారు.

రెడ్యాల ఆయకట్టుకు రూ.6.67కోట్లు

టీఆర్‌ఎస్ మండల కార్యదర్శి రవీంద్రాచారి



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 2: మహబూబాబాద్ మండలం రెడ్యాల ఆయకట్టు అభివృద్ధికి రూ.6.67కోట్లు మంజూరైనట్లు టీఆర్‌ఎస్ మండల కార్యదర్శి చిట్టోజు రవీంద్రాచారి తెలిపారు. నిధుల కేటాయింపును హర్షిస్తూ మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామంలో టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్యాల ఆయకట్టుకు పరిశీలన కోసం ఆరు నెలల క్రితం 12 కిలోమీటర్ల మేరా పాదయాత్ర చేసి మిషన్‌కాకతీయ ఫేస్-4లో రూ.6.67 కోట్లను ఎమ్మెల్యే శంకర్ నాయక్ మంజూరు చేయించారన్నారు. ఈ ఆయకట్టు కింద రెడ్యాల, గడ్డిగూడెం తండ, నడివాడ, జమాండ్లపల్లి గ్రామాలకు చెందిన 600 మంది రైతులు ఉండగా 1200 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సాగునీరు, తాగునీరు అందించడానికి కృషి చేస్తుందన్నారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు దృష్టి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమస్యను తీసుకువెళ్లగా నిధులు మంజూరు చేశారన్నారు. దీంతో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ గోనె ఉమారాణి, సర్పంచ్ చిట్టోజు రమాదేవి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ తేళ్ల శ్రీనివాస్, దార యాదగిరి రావు, ఎంపీటీసీలు పెదగాని గుట్టయ్య, కొర్స వసంతగోవర్ధన్, కో ఆర్డినేటర్లు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సైదులు, మధుసూదన్ రెడ్డి, మూల్ల మల్లారెడ్డి, మైదం శ్రీనివాస్, రాచకొండ వెంకటేశ్వర్లు, బాలాజీ, కుక్కముడి వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

'మావవ విలువలే మనల్ని ప్రకాశింప చేస్తాయి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2 : ఆధునిక సమాజంలో మనం పాటించే మానవ విలువలే మనల్ని ప్రకాశింప చేస్తాయని టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్ ఎస్వీఎం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్‌రావు మాట్లాడుతూ.. పిన్న వయసులోనే నైతిక విలువలతో కూడిన జీవితాన్ని అందించిన స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తోటివారి పట్ల దయ, ప్రేమ కలిగి ఉండాలన్నారు.

టీపీయూఎస్ జిల్లా అధ్యక్షురాలు వాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక సామరస్యత కన్వీనర్ అప్పల ప్రసాద్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న, సంఘం జిల్లా కార్యదర్శి నర్సయ్య, నాయకులు బానోత్ రవికుమార్, రామరాజు ఉపేందర్, దారావత్ భాస్కర్, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, పల్లపు రాందాస్, గోపి, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబర్ 2 : వరంగల్ అర్బన్ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి చింతకుంట్ల యాకాంబ్రం పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయనతోపాటు జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న, సహాయకార్యదర్శి వెలుగు శ్రావణ్ నాయకులు మహేందర్, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చేపూరి దామోదర్ సంతాప సభ

మహబూబాబాద్ రూరల్, జనవరి 2 : మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు చేపూరి దామోదర్ సంతాప సభను మంగళవారం నిర్వహించినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి తెలిపారు. కార్యక్రమంలో కట్లోజు పాండురంగాచారి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.అజయ్, జటంగి శ్రీశైలం, మేక వీరన్న, వీరవెల్లి రవి, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, లింగ్యానాయక్, నర్రా శ్రావణ్, మామిండ్ల సాంబలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్యూబీ మూలమలుపు వద్ద ట్రాక్టర్ ట్రక్ బోల్తా

మహబూబాబాద్ టౌన్, జనవరి 2: మహబూబాబాద్ పాత బజారులోని మునిసిపల్ కార్యాలయం సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి మూలమలుపులో శానిటేషన్ ట్రాక్టర్ ట్రక్ బోల్తా పడింది. గతంలో కూడ ట్రాక్టర్ బురదల్లో చిక్కుకుంది. మంగళవారం రోజున మునిసిపల్ శానిటేషన్ ట్రాక్టర్ ట్రక్కు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హామాలీలు ట్రక్కును సరిచేసి అక్కడి నుంచి పంపించడంతో ట్రాఫిక్ సమస్యలు తీరాయి. మునిసిపల్ కార్యాలయానికి వెళ్లె దారిలో 10 ఫీట్ల మేర రేయిలింగ్‌ను తొలగిస్తే వాహనాలు ఇబ్బందులు లేకుండా లోనికి సునాయసంగా వెళ్తాయని వాహనదారులు అభిప్రాయ పడుతున్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన 5వ జోన్ కన్సల్టెంట్

నెల్లికుదురు, జనవరి 2 : నెల్లికుదురు మండలలోని కస్తూర్భాగాంధీ పాఠశాలను 5వ జోన్ కన్సల్టెంట్ కె.లక్ష్మారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనలో మెలకువలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పదవ తరగితి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100శాతం ఉత్తీర్ణతకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సుమలత, సీఆర్‌పీ బొడ్డు వీరస్వామి పాల్గొన్నారు.

ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య



మహబూబాబాద్ రిలేనిరహారదీక్షల్లో ఎమ్మార్పీఎస్ నేతలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య కోరారు. సదరు డిమాండ్‌తో హైదరబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చేస్తున్న ఉపవాస దీక్షకు మద్దతుగా పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీరయ్య మాట్లాడుతూ మాదిగలపై ముఖ్యమంత్రి వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నక్సలైట్ల ఏజెండానే తన ఏజెండా అని ప్రకటించిన కేసీఆర్ ప్రజల ఏజెండాను అమలుపర్చడం లేదని విమర్శించారు. మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలుకని పార్టీలకు తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ దీక్షల్లో పులి సోమయ్య, కందిపాటి భిక్షపతి, కత్తుల రేణుక, పోలెపాక ప్రవీణ్, రాఘవులు, సురేష్, సాయికుమార్, వెంకటేష్, రామరాజు పద్మ, భూక్య కైక, చరణ్, సంపత్, మల్లయ్య కూర్చున్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భీమా నాయక్, సీపీఎం మండల కార్యదర్శి రాంమూర్తి సంఘీభావం తెలిపారు.

శేఖర్‌ను సన్మానించిన టీఆర్‌ఎస్ నాయకులు

పెద్దవంగర, జనవరి 2: మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన జలగం శేఖర్ టీవీ 5 ప్రతినిధి మహబూబాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మంగళవారం జడ్పీటీసీ కమాలక ర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, కేతిరెడ్డి సోమనర్సమ్మ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పాకనాటి సోమరెడ్డి, వెంకటయ్య, అశోక్, రవీందర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో టీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశాలు

పెద్దవంగర,జనవరి 2: మండలంలోని చిన్నవంగర, చిట్యాల గ్రామాల్లో మంగళవారం టీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పెద్దవంగరను నియోజకవర్గంలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షే మమే ధ్యేయంగా కుల, చేతివృత్తులవారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రత్యేక పథకాలను ప్రవేశ పెట్టి చేయూతనందిస్తున్నారు. రైతు కుటుంబాల్లో ఆనందం ఉండేలా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో కేతిరెడ్డి సోమనర్సమ్మరెడ్డి, ఎంపీటీసీ రహీమ్, గుంటుక శేఖర్, శ్రీనివాస్, వెంకటేష్, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


విధుల్లో చేరిన ఏఎస్సై

దంతాలపల్లి, జనవరి2: దంతాలపల్లి పోలీస్‌స్టేషన్ ఏఎస్సైగా మంగళవారం టి.విజయరాజు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తానన్నారు.

ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు

పట్టింపులేని అధికారులు

తొర్రూరు, జనవరి 2: మండలంలోని అమ్మాపురం గ్రామ శివారు కొత్తగూడెం సమీపంలో ఖానాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ 33/11 కేవీ కోసం వెళ్లే ప్రధాన విద్యుత్ లైన్ స్తంభాలు నేలకు ఒరిగాయి. ప్రతిరోజు ఈ ప్రదే శంలో జనసంచారంతో వాహనాలు వెళ్తూ ఉంటాయి. ప్రమాదకరంగా స్తంభాలు ఉన్నప్పటికీ విద్యుత్ శాఖాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గాలుల తీవ్రత అధికంగా ఉండడంతో స్తంభాలు పూర్తిగా కూలి పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ లైన్లు సరి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నేలకు ఒరిగిన విద్యుత్ స్తంభం

మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

దంతాలపల్లి, జనవరి 2: మంచిర్యాలలో 4, 5న నిర్వహించనున్న మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మంగళవారం మహబూబా బాద్ గాయత్రి గ్రానైట్స్ యజమాని రవిచంద్ర ఆధ్వ ర్యంలో దుస్తులు, షూష్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు, యువజనులు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్య వంతమైన జీవితాన్ని పొందవచ్చున న్నారు. జిల్లా వ్యాప్తంగా అథ్లెటిక్స్‌లో పాల్గొనే 350 మందికి సంబంధిత దుస్తులు, షూష్‌లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అధ్య క్షురాలు ఎం.రేణుకాదేవి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యుడు బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు ప్రశాంతి, కుమారస్వామి, యాకూబ్‌అలీ పాల్గొన్నారు.



దంతాలపల్లి ఉన్నత పాఠశాలలో దుస్తులు, షూష్‌లు పంపిణీ చేస్తున్న రవిచంద్ర

'విద్యార్థి సభను విజయవంతం చేయాలి'

మరిపెడ, జనవరి2: మరిపెడలోని భార్గవ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 5న నిర్వహించే విద్యార్థి సభను విజయ వంతం చేయాలని టీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్లు గుగు లోతు రవినాయక్, కొమ్మినేని సతీష్‌లు పిలుపునిచ్చారు. మం గళవారం మరిపెడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థులు ముందు వరుసలో ఉండాలనే ఉద్దేశ్యంతో విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందన్నారు. సమావేశంలో బండి దీపక్‌గౌడ్, బొడపట్ల సతీష్, పెరుమాండ్ల శ్రావణ్, చుక్క మురళి, గ్రేపల్లి నాగరాజు, భార్గవ్, గౌస్, నరేష్, సూర్య నాయక్, రమేష్, భరత్, రాజు, శివాజి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

తొర్రూరు, జనవరి 2: మండలంలోని పత్తేపురం గ్రామంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి నారుమడిలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల రైతు సమ న్వయ సమితి కన్వీనర్ అను మాండ్ల దేవేందర్‌రెడ్డి మాట్లా డుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా వ్యవసాయరంగానికి నాణ్యమైన 24 గంటల విద్యు త్ అందించడం అభినందనీ యమన్నారు. రైతులు ఎంతో ఉత్సాహంతో పంటలను సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో అనేక మంది రాత్రి వేళల్లో విద్యుత్ మూలంగా ప్రమాదాల బారిన పడ్డారన్నారు. నేడు రైతులు తమకు ఇష్టం ఉన్న సమయంలో విద్యుత్‌ను వినియోగించుకునే అవకాశం లభించిందన్నారు. రైతు లంతా స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండ ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేరుగు ప్రకాశ్ గౌడ్, నాయకులు సింగారపు కుమార్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, నర్సయ్య, వెంకట్రామయ్య, బక్కయ్య, ఉప్పల్‌రెడ్డి, వెంకన్న, కిరణ్, రామచందర్ పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

'ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి'

మరిపెడ, జనవరి2: పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని టీ ఎమ్మార్పీఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడెల్లి వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం మరి పెడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 6,7 తేదీలలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బాషిపంగు సోమన్న, గొల్కొండ వెంకన్న, సోమారపు వెంకన్న, బాషిపంగు దశరథం, యశ్వంత్, బంకా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

● **చిన్నగూడూరు, జనవరి 2:** ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బిక్షపతి డిమాండ్ చేశారు. మండలంలోని జయ్యారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ పాలకులు దళిత సమస్యల పట్ల వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. అంతరి స్తున్న కులవృత్తులను నమ్ముకుని పల్లెల్లో దుర్భర జీవితం అనుభవిస్తున్న మాదిగలకు రూ.2వేల జీవన భృతి కల్పించి ఆదుకోవాలన్నారు. వర్గీకరణ కోసం ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6,7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహణను కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

క్షయ నిర్మూలనపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలాజీనాయక్

దంతాలపల్లి, జనవరి2: క్షయవ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే పూర్తిస్థాయిలో నిర్మూలన చేయవ చ్చునని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బోడా బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకా రంతో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనున్న క్షయ వ్యాధి మందుల వాడకంపై వైద్య సిబ్బం దికు ప్రత్యేక అవగాహన కల్పించారు. మండ లంలోని 12 సబ్‌సెంటర్ల పరిధిలో గల ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, హెల్త్‌అసిస్టెంట్‌లు, సూప ర్‌వైజర్లుకు క్షయ నిర్మూలనపై సన్నద్ధం చేశారు. క్షయవ్యాధిగ్రస్తులను తొర్రూరు ఏరియా ఆస్ప త్రికి రెఫర్ చేసి పరీక్షల అనంతరం ఉచితంగా దంతాలపల్లిలోనే మందులను పంపిణీ చేస్తు న్నట్లు రోగుల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కాంతమ్మ, వెంకన్న, సత్యనారాయణ, ఏఎన్ఎం కళావతి, కల్పన, స్వర్ణలత, ఫార్మసిస్టు రవీందర్ తదిత రులు పాల్గొన్నారు.

వ్యాధులలో తగిన జాగ్రత్తలు పాటించాలి...

మరిపెడ, జనవరి 2: మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లోని ప్రజల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్క ర్లను ప్రజలకు వచ్చే అసంక్రమిత వ్యాధులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్వాసకోశ, పల్స్‌పో లియో, అసంక్రమిత వ్యాధులైన రొమ్ము క్యాన్స ర్, నోటి క్యాన్సర్, కేసీఆర్ కిట్లు, ఈ ఔషధ వ్యా ధులపై సమగ్రంగా వివరించారు. టీబీ వ్యాధికి సులభ చికిత్స విధానం వివరించారు. కార్య క్రమంలో వైద్యులు అరుణాదేవి, ఎం సదానం దం, మాణిక్యం, శోభారాణి, సరళ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలి

వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ వెంకటరమణమూర్తి

మరిపెడ, జనవరి 2: ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవా లని వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ నూలి వెంకటరమణమూర్తి అన్నారు. మంగళ వారం మరిపెడలోని భార్గవ ఫంక్షన్ హాలులో నూతనంగా ఎన్నికైన వాసవీ, వనిత క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకార మహో త్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకొని పరులకు సేవ చేయా లన్నారు. అనంతరం వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా గ్రేపల్లి జానకిరాములు, ప్రధాన కార్యదర్శిగా వెంపటి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా యర్రమళ్ల వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్షురాలిగా గ్రేపల్లి లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా వెంపటి పద్మావతి, కోశాధికారిగా యర్రమళ్ల కళావతిలచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనువాస్, సత్యనారాయణ, శ్రీను, శ్రీరంగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ భార్గవ ఫంక్షన్ హాలులో మాట్లాడుతున్న నూలి వెంకటరమణమూర్తి

'నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకుంటాం'

నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకుంటామని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తల్లాడ వెంకటరామారావు అన్నారు. ఇటీవల మృతిచెం దిన దారం బాబు కుటుంబానికి మంగళవారం క్వింటా బియ్యం, రెండు వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కిరాణ సంఘం మండల అధ్యక్షుడు తల్లాడ సురేష్, మచ్చ వెంకటరామనర్సయ్య, పువ్వాడ హరిప్రసాద్, దారం దేవేందర్, టీ శ్రీనివాస్, వెంపటి శ్రీను, వంగవీటి వెంకన్న, దారం నర్సయ్య, ఉప్పల కృష్ణ, తోట రాజు, సకినాల శ్రీను, శ్రీరంగం మద నయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



WANTED

★ ఉదయం సాయంత్రం మీ తీరిక సమయంలో మా సంస్థ యందు Door to Door Marketing చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వయస్సు : 18 సం॥పైన, జీతం : 5,000/- పై, హన్మకొండ, సంప్ర॥ 9966737172, 9490257525

AJW-960

వెంటనే కావలెను

★ వరంగల్, హన్మకొండ చౌరస్తా మరియు హంటర్ రోడ్, మామునూర్ నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. లేడి రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం+ ESI, EPF. సం॥ 7330275192

AJW-440141

WANTED

★ హన్మకొండ, వరంగల్ సిటిలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 9000 - 12000, సంప్ర : 7097364231

AJW-440192

WANTED

★ ఇంటిలో మరియు పాఠశాలలో పనిచేయుటకు విడిగా గాని లేదా భార్యాభర్తలు జంటగాని కావలెను. ఒకరికి రూ.5000/- మరియు వసతి విద్య ఇవ్వబడును. సంప్ర : 9885552497, 8886061234

AJW-445514

WANTED

★ చిట్‌ఫండ్‌లో పనిచేయుటకు మండలాలవారిగా మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్ : 8317513364

AJW-11571

WANTED TEACHERS

★ Little Minds E/M School, Chilkodu, Dornakal (Mdl) Mahabubabad (Dist) Qly : Any Degree, Classes Pre-Primary, Primary, Sub : All Subjects. Cont : 9652812380, 8008701213, 6281678236

AJW-439784

మార్కెటింగ్ & సేల్స్

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ నుండి Hyd నేషనల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్ స్త్రీ / పు 25 సం॥ పై బడిన వారు కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 9989423087

AJW-440193

డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను

★ వరంగల్ క్రాంతి ఆక్వా ఇండస్ట్రీస్ నందు వాటర్ ప్లాంట్‌లో డ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. తిమ్మాపూర్ క్రాస్, బెస్తం చెరువు ఖమ్మం రోడ్ వరంగల్. Cont: 8520800087, 9949937712

AJW-440143

అర్జంట్‌గా కావలెను

★ Wgl, Hnk, Kzpt లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, M/F, టెలికాలర్స్, రిసెప్షనిస్టు, సేల్స్‌ఎగ్జిక్యూటివ్ అర్జంట్‌గా కావలెను. జీతం : 6000 నుండి 10,000/- వరకు పూర్తి వివరాలకు సంప్ర : 9494922450

AJW-439793

అర్జెంటుగా కావలెను

★ మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్ లీడర్స్, లేడి టెలికాలర్స్ (స్త్రీ / పు) అర్జెంట్‌గా కావలెను. జీ॥ 12-16 వరకు రూ॥ భో॥ ఫ్రీ చదువు, అనుభవం అవసరం లేదు. సంప్ర : 8374328303, 8374831775

AJW-427644

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438657

WANTED

★ Wanted Computer Operaters Female Only Qual : Degree & B.Tech, Cont : VMR Mayuri Plaza, Opp : Vaagdevi Degree College, Interview : 11am - 3pm. Cont : 7893524525

AJW-445702

WANTED

★ హైదరాబాద్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు పాంప్లేంట్స్ పంచుటకు అభ్యర్థులు కావలెను. Qual : 10th / Inter / Degree. Cont : 7659965316

AJW-445701

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్, ఖాజీపేట్ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ స్త్రీలు / పురుషులు అర్జంటుగా కావలెను. జీతం :9000/- + రూమ్ సౌకర్యంతో. సంప్ర : 7995586360

AJW-445519

కావలెను

★ జనగామలో బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ & ఇన్సెంటివ్స్ (టూ వీలర్ తప్పనిసరి) సంప్ర : 9703053999 (మేనేజర్)

AJW-427646

PLOT FOR SALE

★ గ్రేటర్ Wgl మున్సిపాల్ పరిధిలో KUDA అప్రువల్ లే అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్ రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర : K.M. Reddy, Cell : 8897731314

AJW-11579

PLOT FOR SALE

★ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్ రోడ్డును ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం, బ్యాంక్ లోన్, Someshwar. Cont : 8106542314

AJW-445517

HOUSE FOR SALE

★ గవిచర్ల క్రాస్ రోడ్ వరంగల్ RTA ఆఫీస్ దగ్గర శేషాద్రి హిల్స్‌లో 3 Bed Room Duplex House అమ్మకం. సంప్ర : 9912193191, 8074062463

AJW-23321

PLOT FOR SALE

★ ఘట్‌కేసర్ దగ్గర ఇల్లు కట్టుకోని వుండుటకు అనువైన 200, 300, 700 గజాల చెట్లు కలవు. సంప్ర : 7659965316

AJW-440199

PLOT FOR SALE

★ మెట్టుగుట్ట దగ్గర రైల్వే ట్రాక్ ప్రక్కరోడ్ (బి.ఫార్మసి కాలేజి) రోడ్‌కు 4వ ప్లాటు ఉత్తరం దిశ, 30 ఫీట్ రోడ్ 312 గజాల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్ సంప్ర : 9866495670

AJW-445518

SKIN & SEX SPECIALIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-439820

DIRECT FINAL YEAR

★ Exams In Next Month 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి, డిప్లొమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D పూర్తి వివరాలకు సంప్ర : DSR Distancts College, Cell : 9346634381

AJW-11577

ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ

★ PGDCA, టైలరింగ్ మరియు కటింగ్ నేర్పబడును. వివరాలకు UCIT Computer Education, Kishanpura, Hanamkonda, Cell : 9966343485. Wesley Public School, Kazipet. Cell : 9849944406

AJW-2803

DISTANCE EDUCATION

★ Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9030577221, 9392919190

KAK - 17-18/16

సర్టిఫికెట్స్ పోయినవి

★ కామని ప్రవీణ్ కుమార్ S/o సిద్దయ్య సంజయ్‌నగర్ జనగామ పట్టణ నివాసిని నా యొక్క 10th Class సర్టిఫికెట్ (ఒరిజనల్) రఘునాథపల్లి నుండి జనగామకు వస్తున్నప్పుడు పడిపోయినవి. దొరికిన వారు ఈ నెం. 9705055134 కు తెలుపగలరు. తగిన బహుమతి ఇవ్వబడును.

AJW-427645

సినిమాఛాన్స్

★ మా బ్యానర్‌లో నిర్మిస్తున్న వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సం॥ఔట్ డోర్-7730864238

AJI-15934

GOLD FINANCE

☞ సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442418

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

GOLD FINANCE

☞ Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : 96520 89999

AJB-442480

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

మార్కెట్ ధరలు

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	గరిష్టం	కనిష్టం	సగటు
ధాన్యంసాంబ	2178	1521	1842
ధాన్యం ఆర్ఎన్ఆర్	2323	1800	2178
ధాన్యం జైశ్రీరాం	2250	2250	2250
ధాన్యంహెచ్ఎంటీ	2101	1950	2101
ధాన్యం	1010	1458	1458
మొక్కజొన్న	1211	1165	1211
వేరుశనగ	4569	1650	3705
బొబ్బెర్లు	4860	4860	4860
పత్తి	5129	4242	4859


-కేసముద్రం

మానుకోట మార్కెట్ ధరలు

ధాన్యం(ఆర్ఎన్ఆర్)	2126	1750	1965
ధాన్యం(సాంబ)	1900	1889	1850
పత్తి	5260	4555	5000
వేరుశనగ	3850	3450	3650
మొక్కజొన్న	1215	1215	1215

- మహబూబాబాద్ అగ్రికల్చర్

❖సినిమాలు❖



వరంగల్

దేవి: ఒక్క క్షణం
ఎస్-2 సినిమాస్: ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందా హై, ప్రోజెక్టు జడ్, 2 కంట్రీస్
వెంకట్రామ: ప్రోజెక్టు జడ్
రాధిక: ఎంసీఏ
రామ్: జవాన్
లక్ష్మణ్: 2 కంట్రీస్
జెమిని స్క్రీన్-1: హలో
జెమిని స్క్రీన్-2: టైగర్ జిందా హై

హన్మకొండ

అమృత : ఒక్క క్షణం
అశోక : ఎంసీఏ
శ్రీ విజయ : హలో
శ్రీదేవి మాల్: ఎంసీఏ, ప్రోజెక్టు జడ్
శ్రీదేవి మాల్: హలో, ఒక్క క్షణం, 2 కంట్రీస్
శ్రీదేవి మాల్: టైగర్ జిందా హై

కాజీపేట

భవాని: హలో
శాంభవి: ఎంసీఏ

మహబూబాబాద్

ముకుంద్ : హలో...
లక్ష్మీ : ఎంసీఏ
వెంకట్రామ : ఒక్కక్షణం
శ్రీనివాస : 2కంట్రీస్

మరిపెడ

వెంకటేశ్వర : 2కంట్రీస్
లక్ష్మీ : జూలియట్ లవ్‌ఫర్ ఇడియట్
శాంతి : హలో....

డోర్నకల్

శ్రీలక్ష్మీ : జవాన్

కేసముద్రం

మోహన్ : ఎంసీఏ

తొర్రూరు

అశ్విని : ఒక్క క్షణం
వెంకటేశ్వర : 2 కంట్రీస్
రామకృష్ణ : ఎంసీఏ

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సహకార వ్యవస్థ ఇక రెండు అంచెలు

హన్మకొండ టౌన్

ప్రస్తుతం త్రీ టైర్(మూడు అంచెలు- పీఏసీఎస్, డీసీసీబీ, టీఎస్ క్యాబ్) విధానంలో కొనసాగుతున్న సహకార వ్యవస్థ టూ టైర్ (పీఏసీఎస్, టీఎస్ క్యాబ్)కు మారే అవకాశాలున్నట్లు సమాచారం.

జిల్లాల పునర్విభజనతో 10 జిల్లాలు 31 జిల్లాలుగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 31 డీసీసీబీలు ఏర్పాటు చేయడంతో పాటు పీఏసీఎస్‌ల పునర్విభజన జరుగాల్సి ఉంది. నూతన జిల్లాల పరిధిలోకి వెళ్లిన పీఏసీఎస్‌లను ఆయా జిల్లాల్లోకి విలీనం చేసే అవకాశం ఉన్నప్పటికీ డీసీసీబీల ఏర్పాటు ఆర్థిక వనరులతో కూడుకున్న సమస్యగా మారింది. జిల్లాకో డీసీసీబీ ఏర్పాటు చేయాలా లేక వీటిని రాష్ట్ర సహకార బ్యాంకు బ్రాంచులుగా మార్చి రైతులకు సేవలు అందించాలా అనే ఆలోచనలో ప్రభుత్వం తర్జనబర్జన పడుతోంది. ఈ క్రమంలో ఉద్యోగ సంఘాలు పలు సూచనలను ప్రభుత్వం ముందుంచినట్లు అధికారిక సమాచారం. డీసీసీబీలను టీఎస్ క్యాబ్ బ్రాంచ్‌లుగా కొనసాగిస్తూ రైతులకు సేవలు అందించాలని పేర్కొన్నట్లు తెలిసింది. డీసీసీబీలను ఎత్తివేసే ప్రతిపాదన ఏమైనా ఉంటే తమ సూచనను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నేతలు సూచించినట్లు సమాచారం.



»ప్రభుత్వం ముందుకు ప్రతిపాదన

»టీఎస్ క్యాబ్ బ్రాంచ్‌లుగా డీసీసీబీలు

ఈ నెలఖారు, ఫిబ్రవరి మొదటి వారంతో డీసీసీబీ, పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీకాలం ముగుస్తున్నందున ఎన్నికలకు సంబంధించి నిర్ణయం తీసుకునేలోపు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఉద్యోగ సంఘాల సూచన మేరకు డీసీసీబీలను టీఎస్ క్యాబ్ బ్రాంచ్‌లుగా మార్చి రైతులకు సేవలు అందించి టూ టైర్ (పీఏసీఎస్, టీఎస్ క్యాబ్) విధానం అమలు చేసి ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నట్లు శాఖ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాకు ఒక డీసీసీబీ ఏర్పాటు తలకుమించిన భారంఅయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా టూ టైర్‌కు ప్రభుత్వం మొగ్గు చూపే అవకాశాలున్నట్లు తెలిసింది.

2018-19 పంట రుణ పరిమితి ఖరారు

»డీసీసీబీ సమావేశంలో నిర్ణయం

»సాంకేతిక కమిటీకి ప్రతిపాదనలు

హన్మకొండ టౌన్, జనవరి 2: 2018-19 సంవత్సరానికి గాను ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని రైతులకు అందించే ఖరీఫ్, రబీ పంటల రుణ పరిమితిని (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) ఖరారు చేశారు. ఇటీవల జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఉమ్మడి జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో పండించే పంటలకు రైతులు పెట్టే పెట్టుబడులను పరిగణలోకి తీసుకుని పంటల రుణ పరిమితిని నిర్ణయించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రతి పంటకు రుణ పరిమితిని పెంచినట్లు డీసీసీబీ అధికారులు పేర్కొన్నారు. రైతులకు పెరిగిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో ప్రతిపాదించిన పంటల రుణ పరిమితి ప్రతిపాదనలకు రాష్ట్ర సాంకేతిక కమిటీ ఆమోదానికి పంపించారు. ఈ ప్రతిపాదనల ఆధారంగా రైతులకు ఆయా బ్యాంకులు రుణాలు అందించాల్సి ఉంటుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని రైతులు బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలను ఖరీఫ్‌కు సంబంధించి మార్చి 31లోగా, రబీకి సంబంధించి జూన్ 30లోగా చెల్లించాలని అధికారులు నిబంధన విధించారు. రైతులకు సంబంధించిన భూములను చార్జి క్రియేషన్ (కుదువపెట్టుకుని) బ్యాంకులు రుణాలు అందించడం జరుగుతుంది.

ఎకరాకు పంటల వారిగా:

వరి రూ.34వేలు, జొన్న రూ.17వేలు, మొక్కజొన్న రూ.33వేలు, సజ్జలు రూ.12వేలు, పెసర్లు రూ.14వేలు, కందులు రూ.18వేలు, మినుములు రూ.14వేలు, శనగలు రూ.20వేలు, వేరుశనగ రూ.25,300, నువ్వులు రూ.10వేలు, ప్రొద్దుతిరుగుడు రూ.15వేలు, ఆముదం రూ.17వేలు, మిరప రూ.66వేలు, పత్తి రూ.35వేలు, పసుపు రూ.60,500, అరటి రూ.53వేలు, కూరగాయలు రూ.33వేలు, పశుగ్రాసం రూ.15వేలు, కూరగాయలు సేంద్రీయ రూ.40వేలు, మల్బరి రూ.50వేలు, పూలపంటలు రూ.37వేలు.

సోమిడిలో వృద్ధ దంపతుల హత్య

»మనవడు, కొడుకుపై కేసు నమోదు

»ఆస్తి తగాదాలే కారణంగా భావిస్తున్న పోలీసులు

కాజీపేట, జనవరి 2: తాతకు పుల్లుగా మద్యం తాగించి తాతను, నానమ్మను కత్తులతో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు ఓ మనవడు.. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట సోమిడిలో జరిగిన ఘటన స్థానికులను కలిచివేసింది. కాజీపేట సీఐ సీహెచ్.అజయ్ తెలిపిన కథనం ప్రకారం...

కాజీపేట మండల కేంద్రంలోని సోమిడిలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సుంచు ఎల్లయ్య (72), సుంచు పూలమ్మ (50) నివాసం ఉంటున్నారు. ఎల్లయ్యకు మొదటి భార్య ఎల్లమ్మ మృతి చెందింది. అనంతరం మళ్లీ పూలమ్మను వివాహం చేసుకున్నాడు. పూలమ్మకు పిల్లలు లేరు. మొదటి భార్య సంతానం ముగ్గురు కుమారులు. మొదటి కుమారుడు రమేశ్ ఆర్టీసీలో డ్రైవర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. రెండో కుమారుడు శ్రీనివాస్ ఆర్టీసీలో దినసరి కూలి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మూడో కుమారుడు తిరుపతి రైల్వేలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. వీరు ముగ్గురు వివాహితులే. కుమారులు ముగ్గురు ఒకే ఇంటిలో ఉండగా, వీరికి కొంత దూరంలో వేరుగా తన సొంత ఇంటిలో ఎల్లయ్య తన భార్య పూలమ్మతో ఉంటున్నాడు. ఈ మధ్యనే ఎల్లయ్య తాను సంపాదించిన భూమి విక్రయించాడు. వచ్చిన డబ్బులను తన ముగ్గురి కొడుకులకు పంచి ఇచ్చాడు. డబ్బుల పంపకాల్లో తేడా వచ్చిందని కొన్ని రోజులుగా రెండో కుమారుడు శ్రీనివాస్, అతడి కొడుకు ఆశీశ్ ఎల్లయ్యపై పగపెంచుకున్నారు. ఆశీశ్ ప్రస్తుతం ఐటీఐ చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఎల్లయ్య మనవడు ఆశీశ్ తాత ఎల్లయ్యకు ఫుల్లుగా మద్యం తాగించాడు. ఈ క్రమంలో నాయనమ్మ పూలమ్మ టాయిలెట్ కోసం ఇంటి బయట ఉన్న బాత్‌రూంకు వెళ్లి వచ్చే క్రమంలో ఆమెను అక్కడే కత్తితో పొడిచి హత్య చేశాడు. వెంటనే మద్యం మత్తులో ఉన్న తాత పడుకున్న గదిలోకి వెళ్లి కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. రక్తం మడుగులో ఉన్న వీరిద్దరు పూర్తిగా మృతి చెందారని నిర్ధారించుకున్న తర్వాతే ఆశీశ్ తన ఇంటికెళ్లి గుట్టుచప్పుడు కాకుండా పడుకున్నాడు. మంగళవారం ఉదయం పాలు పోసేందుకు వచ్చిన మహిళ ఎల్లయ్య, పూలమ్మల ఇంటి తలుపులు ఎంతగా బాదినా తలుపులు తీయక పోవడంతో ఇంటి వెనకకు వచ్చే సరికి ఇంటి బయట బాత్‌రూం వద్ద పూలమ్మ మృతి చెంది ఉంది. వెంటనే ఆ మహిళ స్థానికులకు సమాచారం ఇచ్చింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.







రక్తం మడుగులో పూలమ్మ, ఎల్లయ్య మృతదేహాలు, విచారిస్తున్న పోలీసులు

విషయం తెలుసుకున్న సెంట్రల్‌జోన్ డీసీపీ బి.వెంకట్‌రెడ్డి, ఏసీపీ బి.సత్యనారాయణ, సీఐ సీహెచ్.అజయ్, ఎస్సైలు ఎం.సాంబమూర్తి, ఎస్.వెంకటేశ్, ఘటనాస్థలివద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌లు పిలిపించి విచారణ చేశారు. డాగ్‌స్క్వాడ్ నేరుగా మృతుడు రెండో కుమారుడి ఇంటికి వెళ్లి ఆగాయి. ఇంటిగేట్‌కు రక్తం, రక్తంతో ఉన్న వాటర్ బాటిల్‌ను పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. ముందుగా మృతుడి ముగ్గురు కొడుకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం మిగతా ఇద్దరిని వదిలిపెట్టి రెండో కుమారుడు శ్రీనివాస్‌ను అతడి కొడుకు ఆశీశ్‌ను సీఐ సీహెచ్.అజయ్ అదుపులోకి తీసుకుని హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ హత్య చేయడానికి ఆశీశ్‌కు మరికొందరు సహకరించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ హత్యకు ఆస్తి తగాదాలే కారణంగా భావిస్తున్నట్లు డీసీపీ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

నేడు సావిత్రిబాయి పూలే జయంతి

వడ్డేపల్లి, జనవరి 2: హన్మకొండ రాంనగర్‌లోని అంబేద్కర్ భవనం ఆడిటోరియంలో 3న(బుధవారం) ఉదయం 10 గంటలకు సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాలు జరుగుతాయని సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం (ఎస్‌పీపీఎస్‌ఎస్) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో పూలే రాష్ట్రస్థాయి అవార్డ్ 187 మందిని సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి శ్రీహరి, విశిష్ట అతిథులుగా జడ్పీ చైర్‌పర్సన్ జి.పద్మ, మేయర్ నరేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తేజావత్ రామచంద్ర నాయక్, వనజీవి రామయ్య, ఎంపీలు దయాకర్, సీతారాంనాయక్, పారిశ్రామికవేత్త వద్దిరాజు రవిచంద్ర, ఎంబీసీ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు ఆత్మీయ అతిథులుగా ఎమ్మెల్యేలు భట్టి విక్రమార్క, కొండా సురేఖ, వినయ్‌భాస్కర్, మదన్‌లాల్, ఎమ్మెల్సీలు కొండా మురళీధర్ రావు, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు పాల్గొంటారన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాలు

కాకతీయ కాలనీ, జనవరి 2 (వరంగల్ అర్బన్): భారత ప్రభుత్వ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్)లో ఫైర్ క్యాడర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ జిల్లా ఉపాధి అధికారి ఎం.మల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌మీడియట్‌లో సైన్స్ గ్రూపులో ఉత్తీర్ణులై, 18 నుంచి 23 మధ్య వయస్సు గల అభ్యర్థులు వెబ్‌సైట్ cisfrectt.in లో 11వ తేదీ వర కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇగ్నోలో ప్రవేశాలకు 31 వరకు అవకాశం

కాకతీయ కాలనీ, జనవరి 2: గ్రేటర్ వరంగల్ ములుగు రోడ్డులోని లాల్‌బహదూర్ కళాశాలలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) స్టడీ సెంటర్‌లో వివిధ కోర్సులలో ప్రవేశాలకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని ఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్ రావు మంగళవారం తెలిపారు. ఇగ్నోలో సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులలో నేరుగా ప్రవేశాలు పొందవచ్చున్నారు. ఇగ్నో వెబ్‌సైట్ www.ignou.ac.in ద్వారా ప్రవేశాలు పొందవచ్చని ఇగ్నో స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ యస్.వి.రమణారెడ్డి అన్నారు. వివరాలకు 98493 81085 నెంబరులో సంప్రదించాలన్నారు.

ముగ్గురిని కాపాడిన తండ్రీకొడుకులు





సారంగపాణి, రాజకొంరు

భూపాలపల్లిరూరల్, జనవరి 2: తండ్రీకొడుకుల సమయస్ఫూర్తి ముగ్గురి ప్రాణాలను కాపాడింది. జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి(ఎస్‌సీఎం) గ్రామానికి చెందిన అంబటి రాజకొంరు, సారంగపాణి అనే తండ్రీకొడుకులు విద్యుదాఘాతానికి గురై విలవిలాడుతున్న వారిని కాపాడి శభాష్ అనిపించుకున్నారు. గ్రామస్థుల కథనం మేరకు... మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన అంబటి సదయ్య భార్య భాగ్య ఇంటి ఆవరణలో ఉన్న ఇనుప తీగతో గల దండెంపై బట్టలు ఆరేస్తోంది. కాగా, ఆ ఇనుప తీగకు విద్యుత్ సరఫరా అవుతోంది. దీంతో భాగ్య విద్యుదాఘాతానికి గురై తీగను పట్టుకుని అరుస్తూ కిందపడింది. వెంటనే, భర్త సదయ్య ఇంట్లో నుంచి పరిగెత్తుకుంటూ వచ్చి ఆమెను కాపాడపోయి తాను కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. సదయ్య మనుమరాలు ఆరు సంవత్సరాల హిమబిందు అక్కడికి చేరుకోగా, బాలిక కూడా షాకుక్ గురైంది. వీరి అరుపులు విన్న పక్కంటిలోని రాజకొంరు, సారంగపాణి అక్కడికి చేరుకుని, కర్రలతో ముగ్గురి చేతులపై కొడుతూ ఇనుపతీగ నుంచి వారిని వేరు చేశారు. దీంతో ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. ముగ్గురి ప్రాణాలను కాపాడిన రాజకొంరు, సారంగపాణిని గ్రామస్థులు అభినందించారు.

ట్రాక్టర్ కిందపడి చిన్నారి మృతి


అక్షిత మృతదేహం

మహబూబాబాద్ రూరల్, జనవరి 2 : ట్రాక్టర్ కిందపడి చిన్నారి మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ మండలం లక్ష్మీపురం గ్రామశివారు జిల్లెల్లగూడెం గ్రామానికి చెందిన సంగెపు రామకృష్ణ కుమార్తె సంగెపు అక్షిత(2). అదే గ్రామశివారు కొమ్ముగూడెంకు చెందిన కిషన్ ట్రాక్టర్ జిల్లెల్లగూడెం నుంచి ఇసుకను తీసుకువస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ ఇంటి ఎదుట రోడ్డుపై ట్రాక్టర్‌ను ఆపి ఇంట్లోకి వెళ్లాడు. ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారులు ట్రాక్టర్ వద్దకు వెళ్లారు. అందులో నుంచి ఒకరు ట్రాక్టర్ ఎక్కి దానికి ఉన్న ఇంజన్ తాళంకీని తిప్పడంతో ట్రాక్టర్ స్టార్ట్ అయి ముందుకు కదిలింది. ట్రాక్టర్ ముందు ఉన్న చిన్నారి అక్షిత తలపై నుంచి వెళ్లింది. వెంటనే చిన్నారిని జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే అక్షిత మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

బిల్ట్‌పై కదలిక

- డిప్యూటీ సీఎం కడియం, మంత్రుల సమీక్ష
- 9లోపు ఒక నెల వేతనం కార్మికులకు ఇవ్వాలి
- 10న జరిగే సమావేశానికి కంపెనీ సీఈవో రావాలని ఆదేశం

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి, జనవరి2 : బిల్ట్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వంలో కదలిక వచ్చింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అధ్యక్షతన హోం, కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, జయశంకర్ జిల్లాకు చెందిన మంత్రి చందూలాల్ ఆధ్వర్యంలో బిల్ట్ ఫ్యాక్టరీ జేఏసీ, కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం కార్మికులకు ఈనెల 9వ తేదీలోపు ఒక నెల వేతనంతోపాటు 10వ తేదీన సచివాలయంలో జరిగే సమావేశానికి ఫ్యాక్టరీ సీఈవో హాజరు కావాలని కడియం ఆదేశించడం కార్మికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గత 13 రోజులుగా బిల్ట్ కార్మికులు ఆందోళనలు, నిరసనలు కొనసాగిస్తున్నారు.

కార్మికులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు..

బిల్ట్ కార్మికులను నిర్లక్ష్యం చేస్తే యాజమాన్యంపై చర్యలు తప్పవని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో హోం, కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, గిరిజన శాఖ మంత్రి చందూలాల్‌తో కలిసి రేయాన్స్ ఫ్యాక్టరీ జేఏసీ, కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. బిల్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులపై నిర్లక్ష్యపు ధోరణి వ్యవహరిస్తుందని కడియం మండిపడ్డారు. ఫ్యాక్టరీ మూతపడటం వల్ల పనిలేకుండా 750మంది కార్మికులు రోడ్డున పడ్డారని మండలించారు. ఈనెల 9వ తేదీలోపు సంక్రాంతి పండుగ కోసం ఒక నెల వేతనం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులకు డెడ్‌లైన్ విధించారు. 10వ తేదీన సచివాలయంలో జరిగే సమావేశానికి కంపెనీ సీఈవో తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు.

ఫ్యాక్టరీ మూతపడకూడదని, మూడేళ్ల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ కంపెనీ యాజమాన్యం అడిగిన డిమాండ్లన్నింటికీ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. కంపెనీ ఇచ్చిన హామీ నిలుపుకోలేదని, దీనిని సీరియస్‌గా పరిగణిస్తున్నామన్నారు. రాయితీ లు, ప్రోత్సాహకాలు ఇచ్చినా కంపెనీ యాజమాన్యం ఫ్యాక్టరీ ప్రారంభించకపోగా 32 నెల ల వేతనాలు ఇవ్వకపోవడం మంచిది కాదని కడియం ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ తీరు మారకపోతే చట్టపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు ఏకకాలంలో చేపట్టాల్సి వస్తుందని కడియం హెచ్చరించారు.

సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్‌నదీం, జాయింట్ కమిషనర్ బాగ్యనాయక్, డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, బిల్ట్ ఇండస్ట్రీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జేఏసీ నాయకులు, కంపెనీ ప్రతినిధులతో సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం కడియం,మంత్రులు

సీపీబాట దళనాయకుడు రషీద్ లొంగుబాటు

- మహబూబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం, జనవరి 2: మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి (ప్రస్తుతం నడివాడ) గ్రామానికి చెందిన ఎమ్డీ రషీద్ అలియాస్ వేణు మంగళవారం మహబూబాబాద్ పోలీసులకు లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్ మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

రషీద్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న వర్గం సాయుధ దళంలో మూడు సంవత్సరాలు పనిచేసి 2014లో పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తుండగా అక్కడి పోలీసులు బుట్టాయిగూడెం వద్ద అరెస్టు చేశారు. దీంతో మూడు నెలల జైలు జీవితం గడిపిన రషీద్ ఆ తర్వాత నడివాడలో ఉంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. 2016 మణుగూరుకు చెందిన దుబ్బాక ఏసోబు అలియాస్ జగ్గన్న (గతంలో ఎన్డీ పార్టీ పనిచేసిన) రషీద్ అలియాస్ వేణును కలిసి సీపీబాటలో పనిచేయాలని కోరాడు. సెప్టెంబరు 9న కొత్తగూడ మండలం పెద్ద ఎల్లాపూర్‌కు చెందిన బోయిన ఓం ప్రకాష్ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ మృతుడు) దుబ్బాక ఏసోబు, రావుల శ్రీను కూర రాజన్న మాజీ సీపీఐ (ఎంఎల్) జనశక్తి కేంద్ర కమిటీ సభ్యుడు కలిసి సీపీబాటలో పని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2017 జూలై 18న హైదరాబాద్ నుంచి కూర రాజన్న 27 ఆయుధాలను బయ్యారం మండలం ఎర్రగుంటతండాకు బబ్లూ అనే వ్యక్తితో పంపాడు. ఈ ఆయుధాలను వరంగల్ రూరల్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లికి చెందిన 19 మంది 8ఎంఎం, 12ఎంఎం బోర్ వెపన్‌లను తీసు కోగా దళ కమాండర్లు నూతన్, కుమార్ చెరో ఎస్ఎల్ఆర్ ఆయుధాలను తీసుకున్నారు. మిగతా ఆయుధాలను ఓం ప్రకాష్, నూతన్, మోకాళ్ల సమ్మయ్య అక్కడి అటవీ ప్రాంతంలో దాచిపెట్టారు. అనంతరం ములుగు-నర్సంపేట దళ కమాండర్‌గా ఓంప్రకాష్, మంగపేట-ఏటూర్ నాగారం దర్మారపు యాకయ్య, మణుగూరు దళ కమాండర్‌గా మోకాళ్ల సమ్మయ్య, కొత్తగూడెం దళకమాండర్‌గా ఎట్టి శ్రీను అలియాస్ కుమార్, మహబూబాబాద్ ఏరియా దళకమాండర్‌గా రషీద్ పనిచేస్తున్నారు. ఈ క్రమంలో డిసెంబరు 14న భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మృతి చెందారు. దీంతో సీపీబాట దళాలు చెల్లాచెదురయ్యాయి. ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన షేర్ మధు, మంగళవారం మహబూబాబాద్ పోలీసులకు లొంగిపోయిన రషీద్ అలియాస్ వేణు ఆయుధాలను మోకాళ్ల సమ్మయ్యకు అప్పగించి లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.


మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రషీద్ అరెస్టు చూపుతున్న ఎస్పీ కోటిరెడ్డి

జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నా.. రషీద్

మేల్లమడుగు వద్ద జరిగిన భారీ ఎన్‌కౌంటర్ తర్వాత మిగిలిన సీపీబాట సభ్యులందరం జనజీవన స్రవంతిలో కలవాలని అనుకున్నాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రజలు ఆదరించడం లేదు. దీంతో పార్టీ కార్యకలాపాలను కొనసాగించలేకపోతున్నాం. ఇప్పటికే నా వయసు 54సంవత్సరాలు. శరీరం కూడా సహకరించడంలేదు.

మోకాళ్ల సమ్మయ్య లొంగిపోవాలి.. ఎస్పీ

సీపీబాటలో మణుగూరు ఏరియా దళకమాండర్‌గా పనిచేస్తున్న మోకాళ్ల సమ్మయ్య లొంగిపోవాలని ఎస్పీ కోటిరెడ్డి సూచించారు. జనజీవన స్రవంతిలో కలిసి స్వేచ్ఛగా జీవనం సాగించాలి. లొంగిపోయిన వారికి ప్రభుత్వం సరైన పోత్సాహకం ఉంటుందన్నారు.

జనగామ ఎంసీహెచ్ ఎదుట

కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా

- 45మంది కాంట్రాక్ట్ సిబ్బందికి అపాయింట్‌మెంట్
- తిప్పి పంపిన కాంట్రాక్టర్
- ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు

జనగామ టౌన్, జనవరి 2: జనగామ మండలం చంపక్‌హిల్స్‌లో ఎంసీహెచ్(మదర్, చైల్డ్ హాస్పటల్) ఆస్పత్రి ప్రారంభమై నెల రోజులు దాటినా వైద్యసేవల ప్రారంభ విషయంలో వివాదాలతో వాయిదా పడుతున్నాయి. తాజాగా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకం కొద్దిగంటల్లోనే రద్దు కావడంతో వివాదాస్పదమైంది.

ఎంసీహెచ్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకం టెండర్ దక్కించుకున్న హైదరాబాద్‌కు చెందిన శ్రీ వెంకటేశ్వర టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ 45మంది కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకున్నాడు. కొత్త సంవత్సరం సందర్భంగా కార్మికులకు డ్రెస్‌లు, మెటీరియల్ పంపిణీ చేసి త్వరలో విధుల్లో చేరాలన్నాడు. ఉత్సాహంగా మంగళవారం ఆస్పత్రికి వెళ్లిన కార్మికులకు కాంట్రాక్టర్ ఇప్పట్లో ఉద్యోగాలు ఇవ్వలేమని, ఉద్యోగాల విషయం తర్వాత ప్రకటిస్తానని ఇచ్చిన డ్యూటీ డ్రెస్‌లు లాక్కొని బయటికి వెళ్లగొట్టడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసి ఎంసీహెచ్ వద్ద ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ చేరుకొని రోడ్డుపై నిరసన తెలిపారు. నిరుపేదలైన తమకు కాంట్రాక్ట్ ఏజెన్సీ నమ్మించి మోసం చేశాడని, జిల్లా అధికారులు న్యాయం చేకూర్చాలని జాయింట్ కలెక్టర్‌కు మెమోరాండం అందించారు.

ఆస్పత్రి వైద్యం ప్రారంభం విషయంలో ఇద్దరు సూపరింటెండెంట్ల మధ్య వివాదాలు రగులుతుండగా తాజాగా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్య త్వరలో ప్రారంభమయ్యే సేవలకు ఆటంకంగా మారనుంది. ఉద్యోగుల నియామకాల్లో భారీ మామూళ్ల దందా కొనసాగిందనే ఆరోపణల నేపథ్యంలో కాంట్రాక్ట్ పద్ధతిలో అపాయింట్‌మెంటైన ఉద్యోగుల నియామకాలు నిలిచిపోయాయని తెలుస్తుంది. ఈ విషయంపై కాంట్రాక్ట్ ఏజెన్సీని వివరణ కోరగా ఏజెన్సీ మేనేజర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నియామకాలు నిలిపివేసినట్లు తెలిపారు.


ఎంసీహెచ్ ఎదుట ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

పెద్దాపురం అడవుల్లో మహిళ హత్య

- జాగృతి భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా గుర్తింపు


సారక్క(ఫైల్)

వెంకటాపురం(రామప్ప), జనవరి 2 : జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పెద్దాపురం అడవుల్లో గుర్తుతెలియని దుండగులు మహిళను దారుణంగా హత్యచేశారు. హత్య చేసిన అనంతరం అక్కడే కాల్చివేశారు. మృతురాలు పెద్దాపురం గ్రామానికి చెందిన ఏదుల సారక్క(42)గా గుర్తించారు. సారక్క జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పనిచేస్తోంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సారక్క 4రోజుల క్రితం సమీప అడవుల్లోకి పీచురు ఏరేందుకుగాను మరో మహిళతో కలిసి వెళ్లింది. తిరిగి రాకపోవడంతో బంధువులు పలుచోట్ల గాలించారు. తెలిసినవారే హత్యచేసి ఉంటారని గ్రామంలో పలువురు చర్చించుకోగా అటవీ ప్రాంతంలో కాల్చివేసిన మృతదేహం ఉందనే వార్త వ్యాపించింది. మంగళవారం సారక్క తల్లి మల్లక్క ఫిర్యాదు మేరకు ఎస్సై పోగుల శ్రీకాంత్ అడవులోకి వెళ్లి గాలింపు చేపట్టగా కాల్చివేయబడిన మృతదేహం ఆనవాళ్లు లభించాయి. కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సారక్కకు చిన్న వయస్సులోనే పెళ్లి కాగా భర్తను వదిలేసి తల్లితోనే నివాసముంటోంది.

సేవాపతకానికి ఏసీబీ కానిస్టేబుల్ శ్రీధర్ ఎంపిక


శ్రీధర్

వరంగల్ అర్బన్ క్రైం, జనవరి2 : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పతకాలలో వరంగల్ రేంజ్ ఏసీబీ పోలీసు కానిస్టేబుల్ అనంతగిరి శ్రీధర్ పోలీసు సేవాపతకానికి ఎంపికయ్యారు. వివిధ శాఖలలో విశిష్ట సేవలందించిన వారితో పాటు, అదే జాబితాలో శ్రీధర్‌ను నియమించినట్లు రాష్ట్ర డీజీ మహేందర్‌రెడ్డి వెల్లడించారు. 1998 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికైన శ్రీధర్ ప్రస్తుతం వరంగల్ రేంజ్ ఏసీబీ శాఖలో కోర్టు కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీధర్ హన్మకొండ పోచమ్మకుంటలో నివాసం ఉంటున్నారు. సేవా పతకానికి ఎంపికైన శ్రీధర్‌ను వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు అభినందించారు. జనవరి 26న హైదరాబాద్‌లో ఈ పతకాన్ని స్వీకరిస్తారు.

వెనుకబాటులో.. జిల్లానే టాప్

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి, జనవరి 02 : అత్యంత వెనుకబాటుతనంలో మానుకోట జిల్లా టాప్-1లో ఉంది. స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీతిఅయోగ్(భారత పరివర్తనకు జాతీయ సంస్థ)కు పంపిన నివేదికలో స్పష్టమైంది. భూమిలేని నిరుపేద కూలీలు, గర్భిణుల సంరక్షణ, ఆస్పత్రుల్లో ప్రసవాలు, పిల్లల ఎదుగుదల, బరువు తక్కువగా ఉండడం, ప్రాథమిక పాఠశాలల్లో డ్రాప్‌అవుట్‌లు, పిల్లలు-ఉపాధ్యాయుల నిష్పత్తి, కరెంట్, రోడ్లు, తాగునీరు లేని గ్రామాలు, మరుగుదొడ్లు లేని అంశాల ప్రాతిపదికగా జిల్లాల వెనుకబాటుతనాన్ని ప్రభుత్వం అంచనా వేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోగా ఉన్న 10 జిల్లాలను 15 నెలల కిందట జిల్లాల పునర్విభజనతో 31 జిల్లాలుగా ఏర్పాటయిన విషయం విదితమే. అంతకు ముందు పాత జిల్లాల పరిధిలో పరిశీలిస్తే వెనుకబాటు, పేదరికం అంశాల ప్రాతిపదికగా టాప్-1లో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా ఇప్పుడు 14వ స్థానంలోకి వెళ్లిపోయింది. మొత్తం 31జిల్లాల్లో అత్యంత వెనుకబాటుతనంలో ఉన్న 10 జిల్లాలను ప్రభుత్వం గుర్తించగా ఇందులో మొదటి స్థానంలో మహబూబాబాద్ ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో గద్వాల్, భూపాలపల్లి, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, వరంగల్‌రూరల్, నిర్మల్, సూర్యాపేట, వికారాబాద్, ఆదిలాబాద్‌లు ఉన్నాయి.

మానుకోట జిల్లా ఇలా...

2016 అక్టోబర్‌లో 16 మండలాలతో మహబూబాబాద్ జిల్లా ఆవిర్భవించింది. 2877 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ఈ జిల్లాలో అటవీ విస్తీర్ణం 1490 చదరపు కిలోమీటర్లు అంటే 51.81 శాతం జిల్లా భూభాగంలో అడవులు ఉన్నాయి. మొత్తం 285 రెవెన్యూ గ్రామాలు, 231 గ్రామపంచాయతీలు ఉన్న 12 మండల పరిషత్‌లు, ఒకటి మునిసిపాలిటీ, పూర్వ డివిజన్‌కుతోడు కొత్తగా తొర్రూరు డివిజన్ ఏర్పాటుచేశారు. జిల్లా మొత్తానికి మహబూబాబాద్‌లో ఉన్న వంద పడకల ప్రాంతీయ ఆస్పత్రిని జిల్లా ఆస్పత్రిగా మార్పు చేసి ఆధునిక వసతి సౌకర్యాలు పెంపొందించారు. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్(సీహెచ్‌సీ) 30 పడకలతో పెద్దగూడూరులో ఉండగా మొత్తం జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఆయుర్వేద ఆస్పత్రులు 10, హోమియో 01, యూనాని 04, నాచురోపతి 01 ఉన్నాయన్న మాటే కానీ ప్రచారం, అవగాహన లేక ప్రజలెక్కువగా వీటిని ఉపయోగించుకోవడం లేదు. జిల్లా జనాభా 8,37,365 కాగా ఇందులో ప్రతీ వెయ్యి మందిలో 996 మంది పరుషులుంటే 986 మంది స్ర్తీలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గ్రామీణ ప్రాంత జనాభా అత్యధికంగా 90.1 శాతం అంటే 698173 మంది ఉన్నారు. పట్టణ ప్రాంత జనాభా 76376 అంటే 9.9 శాతం మాత్రమే ఉంది. మొత్తం ఇళ్ల సంఖ్య జిల్లాలో 251739 ఉండగా అక్షరాస్యత 57 శాతం మాత్రమే ఉంది. రాష్ట్ర అక్షరాస్యత 67.54 కాగా ఈ జిల్లాలో తక్కువ ఉన్నట్లు గణాంకాలే తేల్చి చెబుతున్నాయి.

ఆర్థిక పరిస్థితి పరిశీలిస్తే...

వ్యవసాయాధారిత జిల్లాగా మహబూబాబాద్‌ను అధికారులు గుర్తించారు. వ్యవసాయ రంగంలో 719175 ఎకరాల భూమి ఉండగా ఇందులో సాగుకు అనుకూలంగా 399243 ఎకరాలు మాత్రమే ఉంది. 248510 ఎకరాలకు నీటి వసతి ఉండగా 15033 ఎకరాలు వర్షాధారంపైనే అధారపడి సాగవుతున్నాయి. ఇందులో 70 శాతం ఎర్రభూములు, 20 శాతం దుబ్బభూములు, 10 శాతం నల్లరేగడి భూములు ఉన్నాయి. 96718 ఎకరాల్లో పత్తి, 83358 ఎకరాల్లో వరి, 34460 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 43579 బావుల కింద 116698 ఎకరాలు, 15473 బోర్ల కింద, 35388 ఎకరాలు, 924 చెరువులు, కుంటల కింద 9550 ఎకరాలు సాగవుతుంది. జిల్లాలోని నాలుగు మండలాల్లోని 12 లిఫ్టుల ద్వారా 5387 ఎకరాల ఆయకట్టు సాగుకు అవకాశం ఉన్నప్పటికీ అనేక లిఫ్టులు పనిచేయడం లేదు. ఇక జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు 53962 మంది 1,27,820 ఎకరాలు సాగు చేస్తున్నారు. మధ్య తరగతి రైతులు 67521 మంది 1,60,490 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇతరత్రా అన్ని రకాల రైతులు 26771 మంది 1,10,932 ఎకరాలు సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు 2044555 మంది ఉన్నారు.

ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలి..

- సాదుల శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి



నీతిఅయోగ్‌కు పంపిన వెనుకబాటు జిల్లా మహబూబాబాద్‌ను ఆర్థికంగానే కాకుండ అన్ని రంగాల్లోను అభివృద్ధి కావాలంటే ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సిన అవసరం ఎంతైన ఉంది. స్వయాన రాష్ట్ర ప్రభుత్వమే నీతిఅయోగ్‌కు పంపిన నివేదికలో అత్యంత వెనుకబాటులో మానుకోట జిల్లా ఉందని పేర్కొన్నది అంటే ప్రభుత్వానికి ఈ జిల్లా పరిస్థితి తెలిసనట్లే కదా..! ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి జిల్లాను అభివృద్ధి చేయాలి.

జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులివ్వాలి..

- బి.విజయసారథి, సీపీఐ జిల్లా కార్యదర్శి



జిల్లాలు పెంచి వెనుకబాటుతనంలో ఉన్న జిల్లాల జాబితాను నీతిఅయోగ్‌కు పంపి చేతులు దులుపుకుంటే సరికాదు. కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తెప్పించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడ వెనకబాటు జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైన ఉంది. దీనికి తోడు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ఇండస్ర్టియల్ పార్క్ ఇవ్వాలి.

నీతి అయోగ్ అంటే..

దేశంలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి వాటికి ప్రత్యేక ప్రణాళిక రచించి ఆర్థిక పురోగతి నుంచి తగినంత లబ్ధి పొందలేకపోతున్న సామాజికవర్గాలపై దృష్టి సారించేందుకు ఉండే ప్రణాళిక సంఘమే 1జనవరి 2015 నుంచి నేషనల్ ఇన్సిస్ట్యూషన్ ఫర్ ట్రాన్స్‌పార్మింగ్ ఇండియా(ఎన్‌ఐటీఐ) భారత్ పరవర్తనకు జాతీయ సంస్థ నీతి అయోగ్‌గా ఆవిర్భవించింది. కేంద్ర పరిధిలో పనిచేసే నీతి అయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానితో పాటు వైస్ చైర్మన్, ముగ్గురు సభ్యులు, సీఈవోగా ఇంకొకరు ఉంటారు. పాలకమండలి సభ్యులుగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్‌లు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్‌లు ఉంటారు. ఐదుగురు పూర్తికాల సభ్యులు, ఇద్దరు తాత్కలిక సభ్యులు, కేంద్ర క్యాబినేట్ నుంచి నలుగురు మంత్రులు ఉండే ఈ నీతి అయోగ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన వ్యూహాత్మక, సాంకేతిక సలహాలను అందిస్తుంది.

నేడు ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, డిసెంబర్ 02 : మహబూబాబాద్ జిలాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులకు మార్చినెలలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంగ్లీష లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మం, రామ్మోహన్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు. స్థానిక ఫాతిమా హైస్కూల్‌లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

15 మంది ఈజీఎస్ సిబ్బందిపై వేటు

మహబూబాబాద్‌రూరల్, జనవరి 02 : ఉపాధి హామీ పనుల నిర్వహణ విధుల్లో అలసత్వం వహిస్తున్న 11మంది ఎఫ్‌ఏలు, నలుగురు టీఏలపై సస్పెన్షన్ వేటు వేసినట్లు డీఆర్డీవో పీడీ వైవీ గణేష్ తెలిపారు. జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద విధులు నిర్వహిస్తూ, మస్టర్‌లో పేర్ల నమోదులో నిర్లక్ష్యం, కూలీలకు బిల్లుల చెల్లింపు చేయడంలో ఆలస్యం చేస్తూ, విధులపై అలసత్వం వహిస్తుండటంపై సంబంధిత 11ఫీల్డ్ అసిస్టెంట్లు(ఎఫ్‌ఏ), 4 టెక్నికల్ అసిస్టెంట్లు(టీఏ)లను సస్పెండ్ చేసినట్లు మంగళవారం తెలిపారు. డోర్నకల్ మండలంలో పెరుమాండ్ల సంకీస గ్రామం ఎఫ్‌ఏ వెంకటేశ్వర్లు, బంజర గ్రామం ఎఫ్‌ఏ శ్రీనివాస్‌తో పాటు టీఏ ఎ.కిషోర్, మరిపెడ మండలం బావోజిగూడెం ఎఫ్‌ఏ రమేష్ కుమార్, జయ్యారం ఎఫ్‌ఏ శ్యాంసుందర్, వీరారం ఎఫ్‌ఏ సోమ, తానంచర్ల ఎఫ్ వెంకన్నతో పాటు బావోజిగూడెం టీఏ శ్రీనివాస్, బయ్యారం మండలం కంబాలపల్లి ఎఫ్‌ఏ మాలోతు శ్రీను, బయ్యారం ఎఫ్‌ఏ బావ్‌సింగ్, నెల్లికుదురు మండలం బంజర టీఏ సందీప్, మహబూబాబాద్ మండలం కంబాలపల్లి టీఏ జి.రాణి, నర్సింహులపేట మండలం కొమ్ములవంచ ఎఫ్‌ఏ లక్ష్మినారాయణ, పార్వతమ్మగూడెం ఎఫ్‌ఏ వీరన్న, గార్ల మండలం ముల్కనూర్ ఎఫ్‌ఏ మాలోతు కిషన్ మొత్తం 11 మంది ఎఫ్‌ఏలు, 4టీఏలను సస్పెండ్ చేసినట్లు డీఆర్డీవో పీడీ గణేష్ తెలిపారు.

అంకితభావంతో పని చేయాలి



మహబూబాబాద్ డీఈవో కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో సత్యప్రియ

- **పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి...**
- **ఉపాధ్యాయులకు డీఈవో సత్యప్రియ పిలుపు**

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 2 : ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.సత్యప్రియ అన్నారు. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) 2018 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాను విద్యారంగంలో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించే విధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా ఆయా యూనియన్ల బాధ్యులను పాఠశాలకు సమయపాలన పాటించి, విధులపై నిర్లక్ష్యం చూపకుండా ఉండే విధంగా చూడాలన్నారు. సంఘం జిల్లా, అధ్యక్షులు మల్లారెడ్డి, మురళీకృష్ణలు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంతో పాటు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాల వచ్చే విధంగా తల్లిదండ్రులతో సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, యాఖూబ్, రమేష్‌కుమార్, లింగ్యానాయక్, చంద్రశేఖర్, రాజయ్య, వెంకట్, వెంకటేశ్వర్లు, సునిత, కళ్యాణి, రజనీకుమారి, మంగయ్య, లక్ష్మయ్య, ముత్తయ్య, మైసయ్య, హరినాయక్, రాంజీ, బిక్కునాయక్, బ్రహ్మం, బండ్లమాంబ చిట్స్ యజమాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్‌టౌన్, జనవరి 02 : జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ప్రీతిమీనా సూచించారు. తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రీతిమీనా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రాభివృద్ధిలో రెవెన్యూ అధికారులదే ముఖ్యభూమిక అని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు సమస్యలను పరిష్కరిస్తూ జిల్లా అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. 2018 సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కట్యూరి దామోదర్ రెడ్డి, మానుకోట, తొర్రూరు ఆర్డీవోలు గండికోట భాస్కర్‌రావు, కృష్ణవేణి, సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాదవపెద్ది వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మానుకోటలో రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా



తాడ్వాయి - మేడారం రూట్‌లోని ఓ మూలమలుపు

14 కి.మీ | 20 మూల మలుపులు

- తాడ్వాయి - మేడారం రూట్‌లో ఎన్ని మూలమలుపులో ?!
- వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు
- సూచిక బోర్డులు ఏర్పాటు చేయించని అధికారులు
- జాతర సమీపిస్తున్నా.. అప్రమత్తం కాని ఆర్‌అండ్‌బీ శాఖ

తాడ్వాయి టు మేడారం రహదారి : 14 కిలోమీటర్లు

ప్రమాదకర మూలమలుపులు : ఇంచుమించు 20

సగటున ప్రతి 100 మీటర్ల దూరంలో : 1 నుంచి 3 మూలమలుపులు



❑ మేడారం/ఏటూరునాగారం రూరల్

మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు ఓ వైపు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు తల్లుల సన్నిధికి దారితీసే తాడ్వాయి- మేడారం రహదారిపై మూలమలుపులు నోళ్లు తెరిచి వికటాట్ట హాసం చేస్తున్నాయి.. జాతర సందర్భంగా వాహనదారులు ఈ ప్రదేశాల్లో ఆద మర్చి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయి.. ప్రయాణికుల భద్రత రీత్యా ఈ మూలమలుపుల వద్ద హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయించాల్సిన బాధ్యత ఆర్‌అండ్‌బీ అధికారులపై ఉంది.

చల్లని తల్లులు సమ్మక్క,సారక్కలు! వారి సన్నిధికి చేరుకునే మార్గమూ ప్రకృతి అందాల నెలవే. ఆ మార్గంలో వేసే అడుగడుగూ భక్తజనానికి చెప్ప లేనంత ఆధ్యాత్మిక పరవశాన్ని బహుమతిగా అందిస్తుంది.. మేడారానికి సమీపిస్తున్న కొద్దీ అమ్మల సన్నిధికి చేరువయ్యామని అలౌకిక అనుభవాన్ని మిగుల్చుతుంది. జాతర వేళ తాడ్వాయి నుంచి మేడారానికి అనుసంధానించే మార్గం బిజీగా మారిపోతుందనేది పాత విషయమే. ఇది తెలిసినా రోడ్డుపైనున్న ప్రమాదకర మూల మలుపుల వద్ద సంబంధిత అధికారులు కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయించకపోవడం కొత్త విషయం. జాతరకు ఇంకొన్ని వారాలే మిగిలి ఉన్నా అధికారుల్లో అప్రమత్తత కొరవడిందనేందుకు ఇదొక ఉదాహరణ.

కీలక రూట్ ఇదే..

తాడ్వాయి నుంచి మేడారానికి వెళ్లే మార్గంలోనే ఆర్టీసీ బస్టాండ్ ఉంది. ఖమ్మం జిల్లా నుంచి భక్తులు లింగాల మీదుగా తాడ్వాయికి చేరుకొని, ఈ రూట్‌లోనే మేడారానికి చేరుకుంటారు. అలాగే ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట మండలాల నుంచి భక్తులు ఈ దారిగుండానే వనదేవతల సన్నిధికి వెళ్తారు. ఆర్టీసీ బస్సులకూ ఇదే ప్రధాన రహదారి.

జాతర పనుల్లో వేగం పెంచండి..

- కలెక్టర్ ఆకునూరి మురళి
- ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

మేడారం, జనవరి 02 : మేడారం మహాజాతరకు గడువు దగ్గరపడుతోందని, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈనెల 15లోగా పనులు పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి ఆదేశించారు. తాడ్వాయి మండలం మేడారంలోని ఐటీడీఏ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు, సబ్‌కలెక్టర్ వీపీ.గౌతమ్‌లతో కలిసి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, ఫారెస్ట్, పోలీస్, ఇరిగేషన్, ఎండోమెంట్, పంచాయతీరాజ్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్యశాఖ, ట్రాన్స్‌కో తదితర శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై ఒక్కో అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖపై వివరణ కోరగా.. ఈఈ నిర్మల బదులిస్తూ జాతర నిర్వహణకు రూ.19 కోట్లు మంజూరవగా రూ.7.50 కోట్లతో 10,750 మరుగుదొడ్లు నిర్మించామన్నారు. రూ.8.45 కోట్లతో తాగునీటి సరఫరా పైపులైన్ల పనులు చేయిస్తున్నామన్నారు.

రహదారి పొడవునా డైవర్షన్ ర్యాంప్‌లు : డీఎస్పీ రాఘవేంద్రరెడ్డి

ములుగు డీఎస్పీ రాఘవేంద్రరెడ్డి ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. మేడారం జాతర పరిసరాలకు చుట్టూ 2 కిలోమీటర్ల దూరంలో అంతర్గత రోడ్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఏ ఒక్క వాహనాన్ని అనుమతించేది లేదన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారి పొడవునా డైవర్షన్ ర్యాంపులు ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా నిర్మించాలని కలెక్టర్‌ను కోరామన్నారు.

ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ విభాగాల్లో..

పస్రా - భూపాలపల్లి, నార్లాపూర్ - తాడ్వాయి మార్గాల్లో ప్యాచ్‌వర్క్‌లు కొనసాగుతున్నాయని ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ ఎం.సత్యనారాయణ తెలిపారు. ప్రధాన రహదారులపై లైనింగ్స్, చెట్లకు కలర్లు వేయడం, మూలమలుపులవద్ద సూచికలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న 12 కరకట్టల నిర్మాణంతో నీటినిలువ జరుగుతుందని ఆ శాఖ డీఈ గిరిధర్ తెలిపారు. జంపన్నవాగులోని జలాల ఫిల్టరేషన్‌కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మిగిలిన అన్నిశాఖల అధికారులు జనవరి 15లోగా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. గడువులోగా పనులు పూర్తి కాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై తనకు నివేదికలు సమర్పించాలన్నారు.

'బ్లూబుక్' ఏర్పాటుతో పనుల్లో పారదర్శకత..

రెండేళ్లకోసారి మేడారం జాతరను పురస్కరించుకొని అభివృద్ధి పనులు జరుగుతున్నా.. మౌలిక వసతుల పరిస్థితి మళ్లీ మొదటికొస్తోందని కలెక్టర్ మురళి అభిప్రాయపడ్డారు. పనుల్లో జవాబుదారీతనం.. నాణ్యతలో ప్రమాణాలను నిలిపే సంకల్పంతో బ్లూబుక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో ఎప్పటికప్పుడు జాతరకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరాలను పొందుపర్చాలని అధికారులకు సూచించారు.

సమీక్షా సమావేశంలో డీఎఫ్‌వో రవికిరణ్, మేడారం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ కాక లింగయ్య, ఐటీడీఏ ఈఈ కోటిరెడ్డి, సీపీవో కొమురయ్య, ఎండోమెంట్ డీసీ రమేష్ బాబు, ట్రాన్స్‌కో డీఈ భాస్కర్, తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్, ఎస్సై కర్నాకర్‌రావు, రెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ పొదెం లక్ష్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలకు భక్తుల మొక్కులు

మేడారం, జనవరి 02 : మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను మంగళవారం భక్తులు దర్శించుకున్నారు. రెండు రోజుల సెలవులు పూర్తికావడంతో భక్తుల రద్దీ సాధారణంగానే కొనసాగింది. మొదట జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి కల్యాణకట్టం వద్ద తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం తల్లుల గద్దెలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఒడివాల బియ్యంతో వచ్చిన మహిళలు పసుపు, కుంకుమ, చీర,సారె, బంగారం(బెల్లం) సమర్పించుకొని కోరిన కోర్కెలు తీర్చాలని వేడుకున్నారు. నూతన వాహనాలకు పూజలు చేయించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక కాంతులు వెల్లివిరిశాయి. గద్దెల పరిసరాల్లో ఆయాశాఖల ఆధ్వర్యంలో పనుల్లో వేగం పెంచారు. జాతర సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తిచేయాలనే కలెక్టర్ ఆదేశాలతో అధికారులు కదులుతున్నారు. కాంట్రాక్టర్లపై ఒత్తిడిపెంచి పనుల్లో వేగం పెంచుతున్నారు. భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, స్నానపు గదులు, తదితర వసతుల కల్పనపైనా దృష్టిసారించారు. ఈ ఏర్పాట్లపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జాతరకల్లా పనులు పూర్తయితే భక్తులకు సౌకర్యంగా ఉంటుందంటున్నారు.



మేడారంలో వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

రైతులు ఆనందంతో ఉన్నారు..

» 24 గంటలూ నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
» ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఎ.గోపాల్ రావు

ఇంటర్వ్యూ



వరంగల్ అర్బన్, ఆంధ్రజ్యోతి

ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో తెలంగాణ రైతుల కల సాకారమైంది. విద్యుత్ ఎపుడొస్తదో తెలియని దుస్థితి నుంచి 24 గంటలు నిరంతరంగా విద్యుత్ సరఫరా ఇచ్చే స్థాయికి రాష్ట్రం ఎదిగింది. కొత్త సంవత్సర కానుకగా ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను 31 డిసెంబర్ 2017 అర్ధరాత్రి నుంచి వ్యవసాయ అవసరాలకు అందిస్తోంది. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లో ప్రవేశించడం వల్ల ప్రత్యేకంగా రాష్ట్రానికి విద్యుత్ కారిడార్ ఏర్పడింది.. దీని వల్ల తెలంగాణ దక్షిణ భారత దేశం నుంచే కాదు, ఉత్తర భారత దేశాలనుంచి కూడా అవసరమైతే విద్యుత్‌ను తీసుకునే వెసులు బాటు కలిగిందని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్ రావు అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు....

ప్రశ్న: రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా మూడు రోజులుగా అందిస్తున్నారు కదా. ఇందుకోసం ఎలాంటి ముందస్తు ఏర్పాట్లు చేశారు..?

జవాబు: ఇది రెండేళ్ళ నుంచి నడుస్తున్న ప్రక్రియ 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందాలంటే తగిన మౌళిక వసతులు కూడా ఉండాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1059 కోట్లను ఖర్చు చేసింది. అదనంగా 105 సబ్ స్టేషన్‌ల (33/11 కెవి)తో పాటు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్‌లు, బ్రేకర్స్, ఇతర సాంకేతికంగా సమాకూర్చాం. గత కొన్ని రోజులుగా ట్రయల్ రన్ ద్వారా 24 గంటల సరఫరా అందిస్తున్నాం. నిరంతర సరఫరా కోసం అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసాం.

ప్ర: 24 గంటల విద్యుత్ అవసరం లేదు.. అవసరమైన మేరకే ఇవ్వాలన్న డిమాండ్ పై మీరేమంటారు..?

జ: ఏ కొత్త మార్పుకు శ్రీకారం చుట్టినా ఇలాంటి అభిప్రాయాలు వస్తూనే ఉంటాయి. విద్యుత్ సరఫరా లేదని, పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. రైతులకు మేలు చేసేందుకే 24 గంటల విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. రైతులు తమ వీలు మేరకే విద్యుత్‌ను ఉపయోగించుకుంటారు. 24 గంటల సరఫరా ఉన్నంత మాత్రాన 24 గంటల పాటు విద్యుత్‌ను వాడుకోరు కదా. రైతులు 24 గంటల సరఫరాను వ్యతిరేకిస్తారని అనుకోలేదు.

ప్ర: తెలంగాణకు అవసరం లేక పోయినప్పటికీ అత్యధిక ధరలకు చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్రానికి ఆర్థిక భారం పెంచుతున్నారు.. అనే విమర్శలు కూడా ఉన్నాయి కదా. మీరేమంటారు..?

జ: సీఎం కేసీఆర్ దూర దృష్టి ఉన్న నేత. తెలంగాణ ఇప్పటి అవసరాలే కాదు, భవిష్యత్తు అవసరాలు కూడా దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించారు. నిరంతర విద్యుత్ వల్ల వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి పెరుగుతుంది. అంతేకాదు, చత్తీస్‌గఢ్‌తో ఒప్పందం వల్ల మనకు విద్యుత్ కారిడార్ ఏర్పడింది. దీనివల్ల దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా మన అవసరాలకు విద్యుత్‌ను తీసుకునే గొప్ప అవకాశం ఏర్పడింది. ఇతర వనరులైన గ్యాస్- 925, సోలార్-3031, ఇతర బయో వేస్ట్, విండ్ నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వం పీపీఏ ఎంటర్ అయింది. అభివృద్ధి కోసం చేసేపనిని ఆర్థిక భారం దృష్టిలో చూడకూడదు.

ప్ర: ఆటో స్టార్టర్ల తొలగింపు పై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు..?

జ: ఆటో స్టార్టర్ల వల్ల ఎలాంటి అనర్థాలు ఉన్నాయో రైతులకు వివరిస్తున్నాం. ఇప్పటికే చాలామంది స్వచ్ఛందంగా తొలగించారు. కరెంట్ ఎప్పుడొస్తదో తెలియని పరిస్థితుల్లో రైతులు ఆటో స్టార్టర్లను ఉపయోగిస్తున్నారు. నిరంతరం సరఫరా ఉన్నపుడు ఆటో స్టార్టర్ల అవసరం వారికి ఉండదు.

ప్ర: రాష్ట్రంలో విద్యుత్ వనరులను పెంచేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది..?

జ: రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పరిపుష్టి చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నది. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1075 యూనిట్స్ అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 1200 యూనిట్లు, ఇపుడు 1505 యూనిట్లు. తలసరి విద్యుత్ వినియోగం ఎంత ఎక్కువ ఉందన్న అంశం ఆ ప్రాంత అభివృద్ధికి సూచికగా నిలుస్తుంది. తెలంగాణలో థర్మల్, హైడల్, సోలార్, బయోగ్యాస్, విండ్ పవర్ ద్వారా కూడా విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

ప్ర: తెలంగాణలో విద్యుత్ అవసరం ఎంత ఉంది.. చత్తీస్‌గఢ్ నుంచి ఎంత తీసుకుంటున్నారు..?

జ: తెలంగాణలో విద్యుత్ ఇప్పటికే 9,500 మెగావాట్స్ వినియోగిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి, మార్చి వరకు 14000 మెగా వాట్స్‌కు చేరుకుంటుంది. మన ఇన్‌స్టాలింగ్ కెపాసిటి 14000 మెగావాట్స్ కెపాసిటీ ఉంది. దీని ద్వారా 9000 మెగా వాట్స్ సరఫరా చేయగలుగుతాం.. చత్తీస్‌గఢ్ రాష్ట్రంతో 1000 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి సరఫరాకు ఒప్పందం చేసుకున్నాం. అక్కడి లభ్యతను బట్టి 700 -800 నుంచి మెగావాట్స్ అందిస్తున్నారు. త్వరలోనే తెలంగాణలో భద్రాద్రి, యాదాద్రి, కొత్తగూడెం విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ప్ర: 24 గంటల విద్యుత్ సరఫరా పట్ల ప్రజల నుంచి ఎలాంటి ఫీడ్ బ్యాక్ వస్తోంది..?

జ: 24 గంటల విద్యుత్ సరఫరాకు అవసరమైన మౌళిక వసతులను పెంచాం. అర్థాంతరంగా ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకున్నాం. ప్రజలకు మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నాం. అర్థరాత్రి, అపరాత్రి వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళాల్సిన కష్టం తప్పిందన్న సంతోషంతో ఉన్నారు.

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

ముగ్గురు కలెక్టర్ల బదిలీ

భూపాలపల్లి కలెక్టర్ మురళి ఆర్కైవ్స్ రాష్ట్ర డైరెక్టర్‌గా....

మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా...

జనగామ కలెక్టర్ శ్రీదేవసేన పెద్దపల్లి కలెక్టర్‌గా...

ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జనగామ, మహబూబాబాద్, జయశంకర్ జిల్లా కలెక్టర్లు మంగళవారం బదిలీ అయ్యారు. భూపాల పల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి రాష్ట్ర ఆర్కైవ్స్ డైరెక్టర్‌గా, జనగామ జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతి మీనా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఇటీవలే వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆసిఫాబాద్‌కు బదిలీ అయిన విషయం విదితమే. ఖాళీ అయిన నలుగురు కలెక్టర్ల స్థానాల్లో ఇన్‌చార్జిలకే బాధ్యతలు అప్పగించడం గమనార్హం. ఖమ్మం జిల్లా కలెక్టర్ లోకేష్ కుమార్‌కు మహబూబాబాద్ జిల్లా, యాదాద్రి జిల్లా కలెక్టర్ అనిత రామచంద్రన్‌కు జనగామ జిల్లా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌కు భూపాలపల్లి జిల్లా అదనపు బాధ్యతలు అప్పగిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇటీవలే చేపట్టారు.

జనగామ కలెక్టర్ శ్రీదేవసేన..

» యాదాద్రి-భువనగిరి కలెక్టర్ అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు



జనగామ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా కలెక్టర్ అల్లమ రాజు శ్రీదేవసేన బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్థానంలో యాదాద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. శ్రీదేవసేనను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా నియమించారు. 2016 అక్టోబర్ 11న జనగామ జిల్లా తొలి కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీదేవసేన తనదైన శైలిలో 14 నెలల 22 రోజుల పాటు పాలన సాగించారు. వినూత్న పథకాలు, కార్యక్రమాలతో పాలన సాగించి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. విధి నిర్వహణలో ముక్కుసూటితనం, నిక్కచ్చితత్వంతో పలు వివాదాలతో చర్చనీయాంశంగా మారారు.

ప్రజలతో మమేకం...

కలెక్టర్‌గా శ్రీదేవసేన ఒకవైపు అధికార యంత్రాంగాన్ని పరుగులెత్తించడమే కాకుండా వినూత్న పథకాలు, కార్యక్రమాలను చేపట్టారు. గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టి అధికార యంత్రాంగాన్ని గ్రామాల ప్రజలతో మమేకమయ్యేలా చేశారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు విశేష ఆదరణ కల్పించారు. మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు సంఘటిత సబల పేరుతో 12వేల మంది విద్యార్థినులకు గతేడాది జనవరిలో కరాటేలో శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు కావడం విశేషం.

కలెక్టర్ కార్యాలయం నిర్మాణం కోసం జిల్లా కేంద్రంలోని ఏసి రెడ్డినగర్ గుడిసెవాసులను ఖాళీ చేయించి వారికి ప్రత్యామ్నాయం చూపించేందుకు కృషిచేశారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించి పాలకుర్తి, బమ్మెర, జఫర్‌గడ్, ఖిలాషాపురం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి పాటుపడ్డారు. ఆమె కృషితో జనగామ జిల్లా సంపూర్ణ గుడుంబా రహిత జిల్లాగా గుర్తింపు సాధించింది. జనగామ మండలం శామీర్‌పేట గ్రామం నగదు రహిత గ్రామంగా రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందింది. అదే విధంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు వేగవంతంగా జరిగాయి.

ఎమ్మెల్యేతో వివాదం

జిల్లా కేంద్రంలోని ధర్మోనికుంట అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి- కలెక్టర్ శ్రీదేవసేన మధ్య తలెత్తిన వివాదం రాష్ట్రస్థాయిలో సంచలనం సృష్టించింది. ఆమె పనిచేసిన 14నెలల పదవీ కాలం ఎమ్మెల్యేతో కోల్డ్‌వార్‌సాగింది. ధర్మోనికుంటలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అక్రమాలను, భూకబ్జాలను బహిరంగంగా బయటపెట్టి సంచలనం సృష్టించారు. వడ్లకొండలో 400కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ బాధితులకు పరిహారం ఇప్పించే విషయం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ స్థల వివాదం తదితర అంశాలపై ఇద్దరి మధ్య విబేధాలు కొనసాగాయి. చీఫ్ సెక్రటరీకి పరస్పరం పలుమార్లు ఫిర్యాదులు చేసుకున్నారు. కలెక్టర్ బదిలీలో అధికార పార్టీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి లాబీయింగ్ ఫలించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా..

» ఖమ్మం కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు



మహబూబాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రీతీమీనా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో కలెక్టర్లను బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎస్పీ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతీమీనా ఉన్నారు.

రాజస్థాన్ రాష్ట్రంలోని కోట జిల్లాకు చెందిన ప్రీతీమీనా 2016 అక్టోబర్ విజయదశమి నాడు ఆవిర్భవించిన కొత్త జిల్లా మహబూబాబాద్‌కు తొలికలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఏడాది గడవక ముందే గత జులైలో హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అనుచిత ప్రవర్తనపై రాష్ట్ర ప్రభుత్వానికి ఐఏఎస్‌ల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ప్రవర్తనపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన అప్పట్లో రాష్ట్రంలో కలకలం రేపింది. ఐఏఎస్ సంఘంతోపాటు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్‌కు మద్దతుగా నిలిచారు. విపక్షాలు భగ్గుమన్నాయి. సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం స్పందించారు.

ఆ తర్వాత వివిధ జిల్లాల్లో వివాదాస్పదంగా మారిన కలెక్టర్లంతా సంఘం అధ్యక్షుడు బీపీ ఆచార్య నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కలిసి సమస్యల్ని ఏకరువు పెట్టారు. ఆపై ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కలెక్టర్ ఫిర్యాదుపై స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నాటకీయంగా అరెస్టయి స్టేషన్ బెయిల్‌పై విడుదలయ్యారు. గత కొద్దిరోజులుగా కలెక్టర్ల బదిలీలు జరుగుతాయన్న ఊహాగానాలు బయలు దేరాయి. దీంతో మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా సెలవుపై వెళ్లి సిటీలో పోస్టింగ్ కోసం ప్రయత్నాలు చేసుకున్నట్లు సమాచారం. రాత్రి వెలువడిన బదిలీ ఉత్తర్వుల్లో ఆమెకు ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.



భూపాలపల్లి కలెక్టర్ మురళి..

» మంచిర్యాల కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌కు అదనపు బాధ్యతలు



భూపాలపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి బదిలీ అయ్యారు. ఆయనను హైదరాబాద్‌లోని ప్రాచ్య లిఖిత విభాగపు (ఆర్కైవ్స్) రాష్ట్ర డైరెక్టర్‌గా బదిలీ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌కు జయశంకర్ జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. 2016 అక్టోబర్ 11న భూపాలపల్లి జిల్లా ఏర్పడిన నేపథ్యంలో మొదటి కలెక్టర్‌గా మురళి బాధ్యతలు స్వీకరించారు. గత 15నెలల కాలంలో వివిధ ప్రభుత్వ పథకాలపై, ప్రగతిపై తనదైన ముద్ర చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలిచిన మురళి 'మేడారం' ముందు బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది.

జిల్లాలో మురళి ముద్ర..

భూపాలపల్లి జిల్లా పూర్తిగా గోదావరి పరివాహక, ఏజెన్సీ ప్రాంతం. పూర్తిగా వెనుకబడిన జిల్లాకు మొదటి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మురళి పరిపాలన పరంగా తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా జిల్లాలో వైద్యం అన్నివర్గాల ప్రజలకు అందించేందుకు దృష్టిసారించారు. చిట్యాల, ఏటూరునాగారం, ములుగు, మహదేవపూర్ సామాజిక ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. స్వయంగా తన కుమార్తెను ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించి ఆదర్శంగా నిలిచారు. జిల్లాకు మంజూరైన 6,300 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో సగానికిపైగా ఇళ్ల పనులను ప్రారంభించారు. లబ్ధిదారులు కమిటీగా ఏర్పాటు చేసి మంగపేట మండలం మల్లూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల మోడల్‌కాలనీ నిర్మించి ఆదర్శంగా నిలిచారు.

వివాదాస్పద మాటలు...

కలెక్టర్‌గా మురళి జిల్లా ప్రగతిలో తనవంతు పాత్ర పోషిస్తూనే అప్పుడప్పుడు కలెక్టర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. గతేడాది మార్చిలో ఏటూరునాగారంలో క్షయ నివారణ ర్యాలీలో బ్రాహ్మణిజంపై చేసిన వ్యాఖ్యలు, గొడ్డుమాంసం తినాలని, అడవి పందులను చంపాలని చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అలాగే మేడారం మినీ జాతర సందర్భంగా జంతుబలులు నిషేధం అంటూ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యంతరంగా ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం వివాదాస్పదమైంది. ఇటీవల 'ఎంపీడీవోలు గాడిదలు' అంటూ... వ్యాఖ్యానించడం, గణపురం ఎంపీడీవోను సస్పెండ్ చేయడం వివాదాస్పదమైంది.

మేడారం ముందు బదిలీ...

మేడారం జాతర ముందు కలెక్టర్ మురళి బదిలీ చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడైనా జాతర ముగిసిన రెండు మూడు నెలల్లో కలెక్టర్లు, ఎస్పీలు బదిలీ కావడం ఆనవాయితీగా వచ్చేది. కానీ ఈసారి జాతరకు 30రోజుల ముందే కలెక్టర్ బదిలీ కావడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే జాతరలో రూ.80.55కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కలెక్టర్ ఎప్పటికప్పుడు జాతర పనులు పర్యవేక్షిస్తున్నారు. జాతరపై ఇప్పుడిప్పుడే అవగాహన వస్తున్న కలెక్టర్‌ను బదిలీ చేయడంతో జాతరపై ప్రభావం చూపవచ్చునని భావిస్తున్నారు. జాతరపై గత అనుభవం ఉన్న ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది.




వివాదాస్పద వైఖరే కారణమా...?

వరంగల్ అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగానే జనగామ, మహబూబాబాద్, జయశంకర్ జిల్లా కలెక్టర్ల బదిలీ జరిగిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. స్థానికంగా మాత్రం ఇతరత్రా కారణాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. బదిలీ అయిన ముగ్గురు జిల్లా కలెక్టర్లు ఏదో ఒక సందర్భంలో వివాదస్పద అంశాలకు కేంద్ర బిందువులుగా మారిన వారే. సమయం కోసం వేచి చూసి అనవసర సమస్యలకు తావివ్వకూడదని ప్రభుత్వం భావించి ఉంటుందని అనుకుంటున్నారు. జనగామ జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతి మీనా మాత్రం స్థానిక ఎమ్మెల్యేలతో సఖ్యత లేదన్న ప్రచారం జరిగింది.. వీరి మధ్య వైరుధ్యం ఏకంగా బహిరంగంగా మారిన సందర్భాలు ఉన్నాయి.

- జనగామ జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన - జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వైరుధ్యం కొనసాగింది. బతుకమ్మ కుంట వీరి మధ్య మరింత అగాధాన్ని ఏర్పరచింది. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతి మీనాకు సైతం స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్‌తో వైరుధ్యం ఉంది. ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో అమర్యాదగా ప్రవర్తించిన సందర్భం పతాక శీర్షికలకు ఎక్కింది.
- ఇక భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి వివాదాస్పద వ్యాఖ్యలతో అప్పుడప్పుడు వార్తల్లో ఉంటూనే ఉన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన సమ్మక్క - సారలమ్మ జాతర గడువు దగ్గర పడిన సమయంలో మురళీ బదిలీ చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే సమ్మక్క -సారలమ్మ జాతర నిర్వహణకు సీనియర్ ఐఏయస్ అధికారిని నియమించే అవకాశాలు ఉన్నాయి. జనగామ, మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లాలకు రెండు, మూడు రోజుల్లోనే పూర్తి స్థాయి అధికారులను నియమించే అవకాశాలున్నాయని సమాచారం.

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయిట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



సీఎంను కలిసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

మహబూబాబాద్ ఆంధ్రజ్యోతి, జనవరి 2: హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సీఎంకు బొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న ముఖ్యమంత్రికి యావత్ తెలంగాణ ప్రజలు అండగా నిలవాలని కోరారు. బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలన్నారు. ఎమ్మెల్యే వెంట మరిపెడ మండలపరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అయూబ్‌పాష ఉన్నారు.



హైదరాబాద్ ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

‘టీ మాస్‌తోనే సామాజిక న్యాయం’

బయ్యారం, డిసెంబర్ 2 : టీ మాస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు,సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. బయ్యారంలో మంగళవారం టీ మాస్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 7 శాతంగా ఉన్న అగ్రకులాలు రాజకీయంగా, వ్యాపారంగా ఎదుగుతూ 93శాతం గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అణచివేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై 10వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సదస్సులో టీ మాస్ జిల్లా కమిటీ సభ్యుడు మండా రాజన్న, మధు, వల్లాల వెంకన్న, చంటి, యాకూబ్, మారయ్య, శ్రీను, ఆనందరావు, విజయ్, వీరన్న, అశోక్ పాల్గొన్నారు.



బయ్యారంలో జరిగిన టీ మాస్ సదస్సులో మాట్లాడుతున్న సాదుల శ్రీనివాస్

● **గార్ల, జనవరి 2:** టీ-మాస్ తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ వేదికని టీ-మాస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వంగూరి రాములు అన్నారు. గార్ల మంగపతిరావు భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22న కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం కావాలని ఇందుకు ప్రజలను సమీకరించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సమావేశంలో కె శ్రీనివాస్, విపి వెంకటేశ్వర్లు, ఎం గిరి ప్రసాద్, రామకృష్ణ, రాజారావు, హరి, రాజశేఖర్, శంకర్, రమా, మౌనిక పాల్గొన్నారు.

● **కురవి, జనవరి 2 :** రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ కరువైందని, సామాజిక న్యాయం కనుచూపు మేరలో కన్పించడం లేదని టీమాస్ జిల్లా నాయకుడు శెట్టి వెంకన్న అన్నారు. కురవిలో మంగళవారం టీమాస్ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో సయ్యద్ ఖాజా, పోతుగంటి మల్లయ్య, గుగులోతు భీమానాయక్, కృష్ణ పాల్గొన్నారు.

‘ఏబీవీపీ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి’

కొత్తగూడ, జనవరి 02: స్వామి వివేకనంద 155వ జయంతిని పురస్కరించుకుని 4, 5తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించే క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఏబీవీపీ కొత్తగూడ బాగ్ కో-కన్వీనర్ గూడుర్ దుర్గప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో క్రీడోత్సవాల కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. కబడ్డీ, ఖోఖో, ముగ్గుల పోటీలు, 10వ తరగతి విద్యార్థులకు ఉపన్యాసం, వాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రవీణ్, సోమేష్, రాజేష్ పాల్గొన్నారు.

‘ఉన్నత పాఠశాలలను గురుకులాలుగా మార్చాలి’

బయ్యారం, జనవరి 02 : వచ్చే విద్యాసంవత్సరం నుంచి మండల కేంద్రాల పరిధిలోని కాంప్లెక్స్ స్థాయి ఉన్నత పాఠశాలలను గురుకులాలుగా మార్చి ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలలను పటిష్ఠపర్చాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొమెర ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బయ్యారం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతన సంవత్సర టీపీటీఎఫ్ సంఘ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, మీరా, రామక్రిష్ణ, శ్రీనివాస్‌రావు, దుర్గాప్రసాద్, సరోజ, లింగరాజు, వెంకటేశ్వర్లు, రాంనాయక్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వెంకటేశ్వర్లు



గార్ల, జనవరి 2 : పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో గార్ల మండలంకు చెందిన ఎం వెంకటేశ్వర్లుకు చోటు దక్కింది. రాష్ట్ర కమిటి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లును నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమరెడ్డి మంగళవారం తెలిపారు. ముల్కనూరు పాఠశాలలో పనిచేస్తున్న మోత్కూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల ఆ సంఘం మండల నాయకులు టి సహదేవ్, పి శ్రీపాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, భద్రినారాయణ, సతీష్, కుసుమ నాగేశ్వరావు, హర్షం వ్యక్తం చేశారు.

5 నుంచి మూడు జిల్లాల స్థాయి షటిల్ టోర్నమెంట్

గార్ల, జనవరి 2 : మూడు జిల్లాల స్థాయి తెలంగాణ కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను 5 నుంచి 7 వరకు గార్లలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహణ కమిటీ మంగళవారం తెలిపింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా జిల్లాల పరిధిలోని క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి రూ10,016లు, ద్వితీయ బహుమతి రూ.5,016, తృతీయ బహుమతి రూ 1,516ల తోపాటు షీల్డు ప్రకటించారు. ఆసక్తిగల క్రీడాకరులు ఎంట్రీఫీజు రూ.250లు చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కమిటీ సభ్యులు డాక్టర్ జిలాని, విశాల్ కుమార్ జైన్, ప్రశాంత్, యాకూబ్ పాషా, రాము తెలిపారు.

‘చదువులో రాణిస్తేనే ఉన్నత శిఖరాలు’

కురవి, జనవరి 2 : విద్యార్థులు చదువులో రాణిస్తేనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రావూరి రాజు అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని కురవి ఎస్సీ గురుకులంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. దళిత, బలహీనవర్గాల కుటుంబాలకు ప్రభుత్వం ఎన్నో సదుపాయలు సమకూర్చి విద్యనందిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో స్వరూప పాల్గొన్నారు.

సాగుకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



బయ్యారం చెరువు నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

బయ్యారం, డిసెంబర్ 2 : ఖరీఫ్ అనంతరం రైతులు సాగుచేసే తైంబదీకి మంగళవారం బయ్యారం పెద్ద చెరువు నుంచి నీటిని విడుదల చేశారు. ఈ నీటిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లాక్ తెరిచి తూం ద్వారా విడుదల చేశారు. బయ్యారం చెరువులో ప్రస్తుతం 12.3అడుల నీటి సామర్థ్యం ఉందని పేర్కొన్న ఇరిగేషన్ డీఈ లక్ష్మారావు ఆయకట్టు పరిధిలోని పెద్దకాలువ కింద 600ఎకరాలకు, ధర్మాపురం కాలువ కింద 300ఎకరాలకు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాధాక్రిష్ణమూర్తి, ఎంపీపీ జయశ్రీ, వైస్ ఎంపీపీ మూల మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మంగీలాల్, గోపాల్, సర్పంచులు శ్రీనివాస్, రంగీలాల్, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రాసమల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలి

• **మానుకోట డీఎస్పీ నరేష్‌కుమార్**

డోర్నకల్, జనవరి 02: గ్రామాల్లో గొడవలు పెట్టుకోకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని మహబూబాబాద్ డీఎస్పీ ఆంగోత్ నరేష్‌కుమార్ తెలిపారు. డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో మంగళవారం రాత్రి శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ రికార్డుల్లో ఉయ్యాలవాడ గ్రామంలో గతంలో తరుచుగా ఘర్షణ వాతావరణం ఉండేదని 2013 సంవత్సరం నుంచి కాస్త తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ప్రజల్లో మార్పురావటంవల్ల ఇది సాధ్యమైందని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు లేకుండా శాంతియుత వాతావరణంలో ఉంటే రౌడీషీటర్ల పేర్లను తొలగించటానికి కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజయ్య, తాళ్లూరి బాబు, పాండునాయక్, వాంకుడోత్ శంకర్‌నాయక్, టీకంనాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రవిచంద్ర పరామర్శ

కురవి, జనవరి 2 : కురవి మండలం చింతపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన భూక్య బోజ్య కుటుంబాన్ని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డీఎస్.రవిచంద్ర మంగళవారం పరామర్శించారు. ఆయన భార్య భారతి కుమారులు నంద, సుందర్‌లను ఓదార్చారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు భూక్య బిక్కొజీ, జెర్రిపోతుల రంగన్న, సతీష్, దొంగల నర్సయ్య, చందూలాల్ ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీఎస్.రవిచంద్ర

బాలికలకు కుంగ్ ఫూ శిక్షణ ప్రారంభం

కేసముద్రం, జనవరి 2 : కేసముద్రం మండలం మహమూద్‌పట్నం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం బాలికలకు కుంగ్ ఫూ శిక్షణను మాస్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు ప్రత్యేకాధికారి నీలిమ తెలిపారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాల నుంచి ఆత్మరక్షణ కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి దుర్గాలక్ష్మి పాల్గొన్నారు.

‘ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి’

డోర్నకల్, జనవరి 2: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అంకిత భావంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని డోర్నకల్ ఎంపీపీ మేకపోతుల రమ్య శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో టీపీటీఎఫ్ 2018 సంవత్సరం క్యాలెండర్‌ను, డైరీని, గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చలపతి ఏపీటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వై.సాయిబాబా, పరంజ్యోతి , స్వామి, ఉప్పలయ్య, రమేష్, లక్ష్మీ పాల్గొన్నారు.

కొత్తగూడ పీహెచ్‌సీకి కేసీఆర్ కిట్లు



కొత్తగూడ, జనవరి 02: ఎట్టకేలకూ కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేసీఆర్ కిట్‌లను సరఫరా చేశారు. ఆదివారం ఆస్పత్రిలో ప్రసవించిన మహిళకు అందజేయగా ‘ఖాళీ కేసీఆర్ కిట్‌తో ఫోటోలకు ఫోజులు’ అని ఆంధ్రజ్యోతి టాబ్లాయిడ్‌లో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన వైద్యశాఖాధికారులు మంగళవారం 10 కేసీఆర్ కిట్‌లను కొత్తగూడ పీహెచ్‌సీకి సరఫరా చేశారు. వాటిని ఆస్పత్రిలో నిల్వ చేశారు. విమల అనే బాలింతకు కేసీఆర్ కిట్‌ను వైద్యులు అందజేశారు. కార్యక్రమంలో డీఐవో అంబరీష్, వైద్యులు సరోజ, రాజు, సిబ్బంది సమ్మయ్య పాల్గొన్నారు.

‘ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం’

డోర్నకల్, జనవరి 2 : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ కులస్థులకు, ఉపకులాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిలుముల సర్వయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని మందకృష్ణ మాదిగ చేపట్టిన దీక్షకు మద్దతుగా డోర్నకల్ గాంధీసెంటర్‌లో మంగళవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రిలే నిరాహారదీక్షను చేపట్టారు. ఈ దీక్షలో పల్లెల గోపి, పుట్టల వెంకటేశ్వర్లు, చింతల గట్టయ్య, లచ్చయ్య, శ్రీను కూర్చున్నారు. దీక్షలకు సీపీఎం పార్టీ నాయకులు ఎమ్డీ. నవాబ్, దాసరి మల్లేశం, టీడీపీ నాయకుడు గాజుల వేణు మద్దతు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కురవి, జనవరి 2 : కురవి మండలం అయ్యగారిపల్లి శివారులో సోమవారం అర్ధరాత్రి ఆటో బోల్తాపడిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సూదనపల్లికి చెందిన గంగాధర కార్తీక్, సురేష్, యాకయ్యలు ఆటోలో ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అయ్యగారిపల్లి వద్ద ఆటో బోల్తా పడడంతో గంగాధర కార్తీక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియాసుపత్రికి తరలించారు.

పనితీరును బట్టే పారితోషికం

● ఆశడే కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాం

బయ్యారం, డిసెంబర్ 2 : తమ పనితీరును బట్టే ప్రభుత్వం పారితోషికం అందించనున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాం అన్నారు. బయ్యారం పీహెచ్‌సీలో మంగళవారం ఆశడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హజరైన ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పారితోషికాన్ని ప్రభుత్వం రెట్టింపు చేసిందన్నారు. పనితీరును బట్టీ రూ.10వేల వరకు పారితోషికాన్ని పొందవచ్చన్నారు. ఆశ వర్కర్లు తమ విధులను మెరుగు పరుచుకోవాలన్నారు. ము ఖ్యంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, నార్మల్ డెలవరీలు, టీబీ కేసుల పర్యవేక్షణ, చిన్నారులకు వ్యాక్సిన్ వేయించే విషయాల్లో ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. సమావేశంలో వైద్యాధికారి శ్రీనివాస్, హెచ్‌ఈవో గోవర్ధన్‌తో పాటు సిబ్బంది ఇస్మాయిల్, మురళీక్రిష్ణ,


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో

జవహార్, రామనర్సయ్య, శాంత, సుధ పాల్గొన్నారు.

94.7 మార్కులతో పీహెచ్‌సీ ముందంజ..

కాయకల్ప కింద 94.7మార్కులతో బయ్యారం మోడల్ పీహెచ్‌సీ జిల్లా స్థాయిలోనే ముందంజలో నిలిచింది. అందులో భాగంగా జిల్లా క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ రిజ్వాన అలీ డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాంతో కలిసి మంగళవారం పీహెచ్‌సీని పరిశీలించారు.

‘భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి’

కురవి, జనవరి 2 : విద్యారంగ సమస్యలపై విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న అన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభల పోస్టర్‌లను కురవిలో మంగళవా రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6, 7 తేదీల్లో వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మూడు చంటి, శరత్, నాగరాజు, ధనమ్మ, అశోక్, మధు, రాము, మహేందర్ పాల్గొన్నారు.

‘యువతకు ఎస్సై దిక్సూచిగా నిలవడం అభినందనీయం’

గార్ల, జనవరి 2 : గార్ల ఎస్సై వంశీధర్ విధి నిర్వాహణతో పాటుగా సామాజిక సేవలో యువతను సన్మార్గంలో నడిపిస్తూ దిక్సూచిగా నిలవడం అభినందనీయమని టీఆర్ఎస్వీ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఎస్సై సీహెచ్ వంశీదర్‌ను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాకూబ్ పాషా మాట్లాడుతూ ఎస్సై అనేక సామాజిక, ప్రభుత్వ కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేస్తూ ఆదర్శ యువతకు ఐకాన్‌గా నిలిచాడని కొనియాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ కోసం యువతను చైతన్యం చేస్తున్న తీరు ప్రశంసనీయమని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ సాయి, బి రాంసింగ్, షేక్ సాజీద్, ఎం శ్రీకాంత్, ఎస్ గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

‘విద్యారంగ ప్రమాణాలు మెరుగుపర్చాలి’

గార్ల, జనవరి 2: ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలతో విద్యాప్రమాణాలు రోజురోజుకి దిగజారుతున్నాయని వీటిని మెరుగు పర్చాల్సిన అవసరం ఎంతైన ఉందని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎం హరీష్ నాయుడు అన్నారు. గార్లలో మంగళవారం ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల ధాటికి ప్రభుత్వ విద్యారంగ సంస్థలు విలవిలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో సంస్కరణలను విస్మరించి ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేసి తక్షణమే ఉపాధ్యాయ ప్రమోషన్లను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయక్, వజ్రం నాగేశ్వరావు, సూర్యప్రభాకర్, సీతారామారావు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

డోర్నకల్, జనవరి2: డోర్నకల్‌లో కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి నూతక్కి వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని గురుస్వాములు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. కొబ్బరి మట్టలతో ప్రత్యేక సెట్టింగుల ద్వారా మహాపడి, పదునెట్టాంబడి (18 మెట్లను) ఏర్పాటు చేయగా గురుస్వాములు మండలోజు రామారావు, శ్రీను, కేతుపల్లి హరినాథ్‌లు మహాపడి పూజనుభక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో అలరించాయి. స్వామియే శరణం అయ్యప్ప అనే నామస్మరణం మారుమోగిపోయింది. అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలను వైభవంగా నిర్వహించి రాత్రి 12 గంటలకు మహాపడిని వెలిగించగా అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ నినాదించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అల్పహారాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో గురుస్వాములు వాసు, మహేష్, కుమారస్వామి, పాల్గొన్నారు.

పెసర పంటలో క్షేత్ర దినోత్సవం

బయ్యారం, డిసెంబర్ 02 : కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మల్యాల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గౌరారం గ్రామంలో పెసర పంటలో క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న పొలంలో పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మదిర పరిశోధన స్థానం హెడ్ శివాని, కేవీకే శాస్త్రవేత్తలు సరళకుమారి, కిషోర్‌కుమార్, చైతన్యలు మాట్లాడుతూ ఎంజీజీ 347 పెసర రకం విత్తన లక్షణాలను తెలియపరిచారు. పెసర పంటలో వచ్చే వివిధ తెగుళ్ళు, పురుగులు వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ వీరన్న, మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు, ఏఈవోలు సురేష్, పూజితతో పాటు రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20

Cinemax AMEERPET 11.15,8.00,10.40
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
ASIAN CINEPRIDE 11.30,2.45,6.30,9.45
ASIAN - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00

Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHANKERBAR చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం

శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్

మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్

నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ

తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్

నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్

సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి

శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్

పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHANKERBAR చింతల్ - 11.30,6.30
PVR 11.00,4.30,11.00
PVR బంజారాహిల్స్ 11.00,7.25
PVR 11.30,5.15,11.00
PVR 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30,
2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,

Cinemax AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemax SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
MIRAJ దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC **ప్రతిమ** ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00


సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్

శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల

పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE



లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

రామ్ 70 ఎంఎం ఎ/సి - వరంగల్	వెంకటేశ్వర - తొర్రూర్
రాజా డీలక్స్ - కరీంనగర్	అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శాంతి 70 - మరిపెడ
వెంకటేశ్వర - నల్గొండ	వెంకటరమణ - జడ్చర్ల
గణేష్ 70 ఎ/సి - ఆదిలాబాద్	వెంకటేశ్వర - తిరుమలగిరి
రంగ 70 ఎ/సి - వనపర్తి	సాయికృష్ణ 70 - పరిగి
మహేశ్వరి - నారాయణపేట	శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
నవరంగ్ 70 - గద్వాల్	సంతోష్ - రామాయంపేట
భువనేశ్వరి 70 - ఐజ	శివరామకృష్ణ - వేములవాడ
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట	మహేశ్వరి - రాయ్‌కల్
మరియు మీ అభిమాన థియేటర్లలో	SARTHAK MOVIES



సినీప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్
బాలాజి 70 - మహబూబ్‌నగర్	మహేశ్వరి - నారాయణపేట
దుర్గ కెఎం 70 ఎ/సి - జగిత్యాల	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మాధవ్ 70 ఎ/సి - ఐజ	రంగ 70 ఎ/సి - వనపర్తి
రాఘవేంద్ర 70 ఎ/సి - జడ్చర్ల	మరియు మీ అభిమాన థియేటర్లలో

RAJENDAR FILMS - 9848162553

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00,10.40PM
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40AM
- కాప్రా 10.40AM | - కొంపల్లి 10.45AM
వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ
SSV గణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఈ నెల 5న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
పరమేశ్వర్ 70 ఎ/సి - షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
వెంకటేశ్వర 70 ఎ/సి - మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
శ్రీకృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎ/సి - తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

'ఉపాధి'లో మార్పులు



ధన్నసరి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

కేసముద్రం, జనవరి 1: జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్రం ప్రభుత్వం మార్పులు తీసుకువస్తోంది. అవినీతి, అవకతవకలకు ఆస్కారం లేకుండా మరింత పారదర్శకంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ పథకాన్ని మారుతున్న కాలానికనుగునంగా సవరణలను చేసుకుంటూ పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ఉపాధి పథకంలోని శ్రమశక్తి సంఘాల్లోని కూలీలు పనిచేయకపోతే వారి జాబ్‌కార్డులను, శ్రమశక్తి సంఘాలను రద్దు చేసే విధంగా నిబంధనలను మార్పు చేసింది. తాజాగా కుటుంబ సభ్యులంతా ఒకేచోట పనులు చేసుకునేలా శ్రమశక్తి సంఘాల్లో మార్పులకు సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఉపాధి హామీ పనితీరు మెరుగుపర్చడమే కాకుండా ఎక్కువ పనిచేయడానికి ఆస్కారముంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్పులు, చేర్పుల విధి, విధానాలను వివరించే మార్గదర్శకాలను ప్రభుత్వం ఇటీవలె జారీ చేసింది. ఇందుకు అవసరమైన కూలీల పేర్లను సేకరించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధి హామీ అధికారులు సిబ్బంది మార్పులు కోరే సంఘాల వివరాలను ప్రత్యేక ఫార్మాట్‌లలో సేకరిస్తున్నారు.

జిల్లాలో 4.85లక్షల కూలీలు...

జిల్లాలో ఉపాధి హామీ పరిధిలోని 12 మండలాల్లో 225 గ్రామాలు, 1269 ఆవాస ప్రాంతాలున్నాయి. వీటిలో 2,08,805 జాబ్‌కార్డుల్లో 4,85,836 కూలీలు నమోదై ఉన్నారు. వీరిలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల బిల్లుల కోసం నమోదైన కూలీలను మినహాయిస్తే 2,67,826 మంది కూలీలు జనరల్, వికలాంగులు, ట్రైబల్ విభాగాల్లోని 16,209 శ్రమశక్తి సంఘాల్లో ఉన్నారు.

శ్రమశక్తి సంఘాల్లో మార్పులు...

ఉపాధి హామీ పథకంలో శ్రమశక్తి సంఘాలు సమన్వయంతో ఎంపిక చేసిన పనులు చేపడుతున్నాయి. కూలీలకు పనులు కల్పించడంలో ఈ సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఇప్పటి వరకు ఒకరోజు సైతం పనికి వెళ్లని శ్రమశక్తి సంఘాలు, సభ్యులు ఉన్నారు. ఇలాంటి వారి జాబ్‌కార్డులను రద్దు చేయనున్నారు. ఆయా సంఘాల్లోని పనిచేసే సభ్యులు తమకు ఇష్టమైన ఇతర సంఘాల్లో చేరి పనిచేసేందుకు ప్రభుత్వం అవకాశమిస్తోంది. ఎక్కువ పనిదినాలు పూర్తి చేసిన సంఘాల్లోనే స్తబ్ధుగా ఉన్న సంఘంలోని సభ్యులను ముందుగా చేరుస్తారు. ఈక్రమంలో అసలు పనిచేయని, తక్కువ పనిచేసిన సంఘాలను రద్దు చేస్తారు. చురుగ్గా పనిచేస్తున్న కూలీలకు సమర్థవంతంగా పనిచేస్తున్న దానిలో చేరి ఉపాధి పనులను సద్వినియోగం చేసుకునే వీలుంది. ప్రతీ శ్రమశక్తి సంఘంలో గతంలో 20 మంది సభ్యులు ఉండగా తాజాగా ప్రభుత్వం ఈ సంఖ్యను 40కి పెంచింది. మార్పులు, చేర్పులు చేయడానికి సంఘంలోని అందరి సభ్యుల ఆమోదం తప్పనిసరిగా ఉండాలి. ఏదైనా సభ్యుడి అనుమతి లేకుండా మార్పులు జరిగినట్లు ఫిర్యాదులు వస్తే ఫీల్డ్ అసిస్టెంట్, శ్రమమిత్ర (మేట్)లదే బాధ్యత.

సగానికిపైగా మేట్లుగా మహిళలు..

ఉపాధిహామీ పథకంలో పనులకు వచ్చే కూలీలకు ఒకరోజు వేతనం వచ్చేలా పనికి సంబంధించిన కొలతలు ఇవ్వడం, కూలీలకు హాజరువేయడం శ్రమమిత్ర(మేట్ల) బాధ్యత. దీంతో పాటు పనిచేసే ప్రదేశంలో కూలీలకు నీడ సౌకర్యం, ప్రథమ చికిత్స పెట్టెలు అందుబాటులో ఉంచడం వంటివి మేట్ల విధిలో భాగం. ఇంతకాలం మేట్లుగా పురుషులే ఉండగా తాజా ఉత్తర్వులతో జిల్లాలో 16,209 సంఘాలుండగా వీటిలో సగానికిపైగా అనగా 8105 మంది మేట్లుగా మహిళలనే నియమించాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఏ సంఘంలోనైతే ఎస్సీ, ఎస్టీ సభ్యులు సగానికంటే ఎక్కువగా ఉంటారో ఆ సామాజిక వర్గానికి చెందిన వారే మేట్లుగా నియమించాలని నిబంధనలు రూపొందించారు. సామాజిక తనిఖీలో అవకతవకలకు పాల్పడినట్లు నిరూపితమైతే ఆయా మేట్ల జాబ్‌కార్డులను 1నుంచి 3 సంవత్సరాలపాటు నిలిపివేయనున్నారు. తాజా సవరణలతో ఉపాధి హామీ పథకంలో కూలీల హేతుబద్ధీకరణ జరిగి వారికి సరైన రీతిలో పనులు కల్పించే అవకాశాలున్నాయి.

మానుకోటలో బ్లాక్ డే

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మానుకోట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వైద్యులు బ్లాక్‌డేగా నిర్వహించారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో మరో బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెడుతున్న తరుణంలో దాన్ని నిరసిస్తూ ఐఎంఏ దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా మానుకోటలో ఐఎంఏహాల్‌లో సభ్యులు అత్యవసర సమావేశమై బ్లాక్‌డే నిర్వహించారు. అందరు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఐఎంఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జ్యోతేంద్రనాథ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టే నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) బిల్లులో లోపాలను సవరించాలని కోరారు. ఎన్‌ఎంసీతో వైద్యరంగం ప్రమాదంలో పడనుందని వాపోయారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కె. చంద్రశేఖర్, కార్యదర్శి సతీష్, కోశాధికారి వినిల్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు గూడూరులో 2కే రన్

- ఈనెల4 నుంచి 10వ తేదీ వరకు మండలంలో 144 సెక్షన్
- సీఐ బి.రమేష్,

గూడూరు, జనవరి 2: యువతలో ఉత్సాహం నింపడానికి గూడూరులో 4వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 2కే రన్ నిర్వహిస్తున్నట్లు సీఐ బి. రమేష్, ఎస్సై ఎస్కే. యాసిన్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నిరుద్యోగ యువత కోసం ఎస్పీ ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుంచి నిష్ణాతులైన వారితో పోలీస్ ఉద్యోగాలతో పాటు ఇతర ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, డబ్బులు వెచ్చించి శిక్షణ తీసుకోలేని వారికి ఇది మంచి అవకాశమన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు అన్ని వర్గాల వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. 2కే రన్‌లో తహశీల్దార్, ఎంపీడీవో, రేంజర్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. గూడూరులో ఆదివాసీలు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు సంయమనం పాటించాలని, ఈనెల 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ధర్నాలు, రాస్తారోకోలు చేయడం నిషేదమని సూచించారు.

రాబోయె రోజుల్లో గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరచాలన్నారు. ముఖ్యం గా విద్యార్థులు ఆందోళనల్లో పాల్గొని కేసుల పాలు కావద్దని, ఒకసారి పోలీస్ రికార్డుల్లోకెక్కితే ప్రభుత్వ ఉద్యోగాలు రావని, పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్యాడ్‌లు, పెన్నులు అందించనున్నట్లు వారన్నారు.

భూ సేకరణ నిధుల వివరాలివ్వండి

రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి జోషి

మహబూబాబాద్ టౌన్, జనవరి 2 : భూసేకరణకు కావాల్సిన నిధుల వివరాలను నిర్ణీత నమూనా ఫారాలలో బుధవారం సాయంత్రంలోగా అందజేయాలని రాష్ట్ర నీటిపారుదల ముఖ్య కార్యదర్శి ఎస్‌కె.జోషి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లు, నీటిపారుదల శాఖ ఎస్‌ఈలతో జిల్లాల వారీగా ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు, ఖర్చు, మిగిలినవి, ఇంకా కావాల్సిన నిధులపై జోషి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రొఫార్మా-1 ద్వారా జిల్లాకు మంజూరు అయిన నిధులు, ప్రొఫార్మా-2లో ప్రాజెక్టుల వారీగా నివేదిక, ప్రొఫార్మా-3లో యూటిలైజేషన్ సర్టిఫికెట్లు బుధవారం సాయంత్రంలోపు అప్‌లోడ్ చేసి పంపించాలని ఆదేశించారు. జిల్లాకు ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నిధుల నుంచి ఎంత ఖర్చు చేశారో, ఏ మేరకు భూసేకరణ చేశారో మార్చి 31 లోగా కావాల్సిన నిధుల గురించి తెలపాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సారెస్పీ స్టేజీ-2, డీబీఎం59,60 భూసేకరణ 338.20 ఎకరాలు కావాల్సిన రూ.34 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపగా విడుదల చేసిన రూ.14 కోట్లు ఖర్చు చేశామని, మిగిలిన 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, ఓఎస్‌డి శ్రీధర్ దేశ్‌పాండే, చీఫ్ ఇంజనీర్ మురళీధర్‌రావు, జేసీ కె.దామోదర్ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి జగదీష్‌రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఈ మోలీలాల్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రీతిమీనా